

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 5 అక్టోబర్ 2024 11 పేజీలు


# పండగపూట ప్రభుత్వ కానుకేది?





**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా ఆడపడుచులకిచ్చే పండుగ కానుక ఈసారి లేకుండా పోయింది. ప్రతిసారి ప్రభుత్వం తరపున చీరలు అందుకొని మురిసిపోయే ఆడపడుచులు ఈ పండుగకు ప్రభుత్వం తరపునుండి ఎలాంటి కానుక అందక పోవడంతో నిరుత్సాహానికి గురవుతున్నారు. తెలంగాణలోనే అత్యంత పెద్ద పండుగ అయిన దసరా,బతుకమ్మ పండుగల సందర్భంగా గత ప్రభుత్వం బతుకమ్మ చీరల పంపిణీ సాంప్రదాయానికి పునాది వేసింది. 2లో

- గత ప్రభుత్వంలో బతుకమ్మ చీరలు అందుకున్న ఆడపడుచులు
- బతుకమ్మ చీరలతో సంబరాలు చేసుకున్న నిరుపేదలు
- ఈసారి నగదు జమపై ఊహాగానాలు
- చీరల ఆర్డర్ లేకపోవడంతో నేతన్నల జీవితాల్లో కనబడని పండుగ ఆనందాలు

## న్యూట్రీషియన్ వ్యాపారం మోసమే

- సూర్య ముందే ' క్యాష్ కరోనా' పేరిట హెచ్చరిక
- డ్రగ్ అనుమతి లేని మందులంటగడుతూ మోసం
- జిల్లాలో ఇద్దరిపై కేసు నమోదు
- యదేచ్ఛగా కొనసాగుతున్న గొలుసుకట్టు వ్యాపారం
- గొలుసు కట్టుకు పాల్పడితే చర్యలన్న ఎస్పీ అఖిల్ మహజన్

**సూర్య, ఎల్లారెడ్డి పేట**



తాజా ఫలాలతో చేసిన న్యూట్రీషియన్ ఫుడ్ అని దాంతో ఆరోగ్యం పదిల మంటూ పుట్టగొ డుగుల్లా వెలసిన న్యూట్రిషన్ దుకాణాల బాగోతాన్ని పోలీసులు బట్టబయలు చేశారు. న్యూట్రీషియన్ బిజినెస్ చేస్తూ రూ.9 లక్షలకు టోకరా వేసిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్పి అఖిల్ మహజాన్ శుక్రవారం వెల్లడించారు. ఇందుకు సంబంధించి కరోనాకాలం నుంచి గొలుసుకట్టు వ్యాపార గుట్టు, న్యూట్రీషియన్ దందాతో ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతూ, (మిగతా 2లో)

ఫ్యామిలీ డీటెయిల్స్ సర్వే వివరాలు

## పకడ్బందీగా సేకరించాలి

- జిల్లా ప్రత్యేక అధికారి, వైద్య కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ డైరెక్టర్ ఆర్వీ కర్ణన్
- సిరిసిల్ల ఐదో వార్డులో ఫ్యామిలీ డిజిటల్ సర్వే పరిశీలన
- ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి
- సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సివిల్ హాస్పిటల్స్ సందర్శన

2లో

**సూర్య రాజన్న సిరిసిల్ల**



## కదం తొక్కిన కర్షకులు



**సూర్య జగిత్యాల**

- హామీల అమలు కోసం కలెక్టరేట్ వద్ద నిరసన
- స్వచ్ఛందంగా తరలివచ్చిన రైతులు

2లో










నా ప్రాణ స్నేహితుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు

పాత రాజు

మార్కెట్ కమిటి ఛైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపడుతున్న సందర్భంగా ఆయనకు హృదయ పూర్వక

శుభాకాంక్షలు

చేప్పూరి రాజు

జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ

రామేశ్వర్‌పల్లి, బిక్కనూర్ మండలం

# పండగపూట ప్రభుత్వ కానుకేది?



సూర్య రాజన్న సిరిసిల్ల.
పండుగ ఆనందాలను మరింత పెంచేందుకు ఇంటికి పెద్ద కొడుకులా ప్రతి ఆడపడుచుకు బతుకమ్మ చీరల అందించే సంప్రదాయాన్ని ఎనిమిది సంవత్సరాలుగా కొనసాగించింది. పేద,మధ్యతరగతి ఆడపడుచులు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న బతుకమ్మ చీరలను చూసి మురిసిపోయేవారు. ఏ యేటికి ఆ యేడు చీరల్లో నాణ్యతను పెంచుతూ వివిధ డిజైన్లలో రాష్ట్ర ప్రభుత్వంచే రూపొందించబడ్డ చీరలు ఆడపడు చుల మన్ననలు అందుకున్నాయి. మరోవైపు బతకమ్మ చీరల ఆర్డర్ తో నేతన్నల జీవితాలలో సైతం వెలుగులతో నిండాయి. అప్పటివరకు సరైన ఉపాధి లేక కొట్టుమి ట్టాడుతున్న నేతన్నలు బతుకమ్మ చీరల ఆర్డర్తో చేతినిండా పనితో ఆర్థికంగా స్థిరపడ్డారు. నేతన్న లకు నిలయమైన సిరిసిల్ల పట్టణంలో అయితే అంతకుముందు వరుస ఆత్మహత్యలతో ఉరిసిల్లగా మారింది. కానీ ప్రభుత్వ నిర్ణయంతో బతుకమ్మ చీరల పుణ్యమా అని సిరిసిల్ల పట్టణం మళ్ళీ సిరుల ఖిల్లాగా వెలుగొందింది. బతుకమ్మ చీరల తయారీలో జరిగిన అవకతవకలపై కొన్ని విమర్శలు ఉన్నప్పటికీ నేతన్నల జీవితాల్లో మాత్రం బతుకమ్మ చీరలు పండుగ సంబరాలను రెట్టింపు చేశాయన్నదంలో అతిశయోక్తి లేదు.అయితే రాష్ట్రంలో అనూహ్యంగా ప్రభుత్వం మారడంతో ఈసారి బతుకమ్మ చీరల పంపిణీ జరగడం లేదు. కానీ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆడపడుచుల ఎకౌంట్లో నగదును జమ చేస్తారంటూ ఊహాగానాలు మాత్రం వినిపిస్తున్నాయి. ఈ విషయంపై ఇప్పటివరకు ప్రభుత్వం తరపున ఎలాంటి స్పష్టత లేనప్పటికీ నగదు జమపై మాత్రం పుకార్లు షికార్లు చేస్తున్నాయి.

**- సిరిసిల్ల నేతన్నల్లో కానరాని పండుగ ఆనందాలు**

గత ఏడు ఎనిమిది సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వ బతుకమ్మ చీరల ఆర్డర్లతో ఉపాధి పొందిన సిరిసిల్ల నేతన్నల జీవితాల్లో మళ్లీ చీకట్లు అలుముకున్నాయి. ప్రభుత్వం తరపున చీరల ఆర్డర్ లేకపోవడంతో ఉపాధి లేక నేత పరిశ్రమ కుదేలైంది.గత ఎనిమిది మాసాలుగా పట్టణంలోని పవర్లూమ్ పరిశ్రమ మూతప డడంతో ఉపాధి లేక నేతన్నల కుటుంబాలు అప్పుల పాలయ్యాయి. చేసిన అప్పులు తీర్చలేక పలువురు నేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నా విషాద సంఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో పండుగల ఆనందాలు వెల్లివిరియాల్సిన నేతన్నల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాయి.

# న్యూట్రీషియన్ వ్యాపారం మోసమే

*(మొదటి పేజీ తరువాయి)*

మోసానికి పాల్పడే కొత్త మార్గాలను వెతుక్కుంటున్న కొందరు దుండగుల తీరుపై సూర్య'క్యాష్ కరోనా' పేరిట ఇటీవల కథనాన్ని ప్రచురించింది.

**ప్రిస్క్రిప్షన్ లేకుండా ఫుడ్, మందులు**

జిల్లా కేంద్రంతో పాటు పలు మండల కేంద్రాలు, ప్రధాన గ్రామాల్లో న్యూట్రిషియన్ సెంటర్ లను కొందరు ఏర్పాటు చేసి ఆరోగ్యానికి తమ ఫుడ్ ఉపయోగపడుతుందని ఆకర్షిస్తున్నారు. దీంతో బీపీ, షుగర్, ఉబకాయం, దీర్ఘకాలిక వ్యాధులున్న వారు తమ ఆరోగ్యం మెరుగుపడుతుందనే భావనలో వెలుతున్నారు. ఇందులో లైసెన్సుడ్ న్యూట్రీషియన్ కానటువంటి వారు అమాయక ప్రజల వద్ద నెలకు రూ. 6వేల చొప్పున వసూలు చేస్తున్నారు. అలాగే దానితో పాటు ఫుడ్ సప్లిమెంట్స్ అంటూ ఇతర వస్తువులను అంటగడుతూ వేలకువేలు గుంజుతున్నారు. ప్రిస్క్రిప్షన్ లేకుండానే టాబ్లెట్స్ ను కూడా ఇస్తున్నారు. దీంతో దీర్ఘకాలిక రోగులు, బిపి, షుగర్, ఉన్నవారు సైతం ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నట్లు తెలుస్తున్నది. రెగ్యులర్ గా వచ్చేవారికి పార్టీలంటూ ఆకర్షించేలా జిల్లా కేంద్రాల్లో, హైదరాబాద్ లో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసి నమ్మకం కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికైనా న్యూట్రీషియన్ ఫుడ్ ఇస్తున్న వారికి అనుమతి గల న్యూట్రీషియన్ ఇస్తున్నాడా లేదా అనే దానిపై అధికారులు దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**గొలుసు కట్టు వ్యాపారం**

ఒక్కో ఊరిలో ఒక్కో రకమైన గొలుసుకట్టు వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు.కొందరు తాము నెలకు రూ.50 వేలు సంపాదిస్తున్నమంటూ నిరుద్యోగులను మభ్యపెట్టి పిరమిడ్ స్వభావంతో కూడిన వ్యాపారానికి దిగుతున్నారు. ఒక్కో వ్యక్తి తాను వ్యాపారంలో దిగి లెఫ్ట్ ఒకరిని, రైట్ ఒకరిని చేయాలని వారి ద్వారా కమిషన్ వస్తుందని చెబుతూ మోసాలకు పాల్పడు తున్నారు. ఇటీవల ఈ బైక్ ల బిజినెస్ బాగుం డటంతో దాంట్లో సైతం గొలుసుకట్టకు తెగబడ ుతున్నట్లు తెలుస్తున్నది. బిల్ ఇవ్వకుండా రైతు లకు అందిస్తున్న ప్రొడక్ట్స్ పైన, డైరెక్ట్ సేల్ మార్కెట్ పేరిట చేస్తున్న మోసాలపై పోలీసులు దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. డైరెక్ట్ సేల్ అంటూ ఉత్పత్తి స్థానం నుంచి నేరుగా కొను గోలుదారుడికి వస్తువు వెల్లినప్పుడు ఎంత నాణ్యమైన వస్తువైన ఎటువంటి పోటీ ప్రకటనల ఖర్చులు లేనప్పుడు తక్కువ ధరకు అమ్మాల్సింది పోయి వస్తువు ధరను మూడింతలు అధిక ధరలకు అమ్ముతూ మోసం చేస్తున్నారు. ఇది గమనించని వారు బిజినెస్ దారు అమ్మితే సంస్థకు వచ్చే లాభం ను ఆలోచించడం లేదు. కేవలం తమకు వచ్చే కొంత కమీషన్ ను చూస్తున్నారు. దీంతో పాటు బిజినెస్ ప్రమోట్ చేస్తున్నామని చెప్పుకొని వారికి వారే సంబరపడుతున్నారు. తమకు తెలియకుండానే మోసపోతున్నారు.

# కదం తొక్కిన కర్షకులు



సూర్య జగిత్యాల
ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చా లని రైతులు కదం తొక్కారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో శుక్రవారం భారీ నిరసన చేపట్టారు. పాత మార్కెట్ బీటు నుండి రైతులు పాదయాత్రగా జగిత్యాల జిల్లా కలెక్టరేట్ సముదాయానికి జిల్లా నలుమూలల నుండి 5000 పైగా రైతులు ర్యాలీగా బయలుదేరి తమ నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు ముందస్తుగా కలెక్టరేట్ వద్ద బారికేడ్ల ఏర్పాటు చేసి,అదనపు పోలీసు బలగాలను మోహరించారు. షరతులు లేకుండా 2 లక్షల రుణమాఫీ, ఎకరాకి 15000 రైతు భరోసా,సన్న దొడ్డ వడ్ల అంటూ తేడా లేకుండా క్వింటాల్ కి 500 బోనస్ ప్రకటించాలని తదితర డిమాండ్లతో రైతులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రైతు ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను విస్మరించడంతో, రైతులు కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలిచి గద్దెనెక్కించారని కానీ నేటి పాలకులు రైతులకు ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం వహించి రైతుల్లో గందరగోళం సృష్టించారని, కొందరి రైతులకు మాత్రమే రుణమాఫీ చేసి మిగతా రైతులను గాలికొదిలేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణమాఫీ అమలులో లేనిపోని ఆంక్షలు విధిస్తూ రైతులను రోడ్డుపాలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతు రుణమాఫీలో రేషన్ కార్డు అంటూ ఆంక్షలు విధించడం దారుణమని, పట్టాదారు పాసుబుక్ ఆధారంగా బ్యాంకులు ఇచ్చిన రుణాలని ఆధారంగా చేసుకొని ప్రభుత్వం ఇచ్చిన రుణమాఫీ హామీని 100% శాతం పూర్తి చేయాలని లేని పక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.జిల్లా రైతు ఐక్యవేదిక అధ్యక్షులు నల్ల రమేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సమస్యలను పట్టించుకోకుండా పూర్తిగా గాలికి వదిలేశారని వానాకాలం పంట సీజన్ పూర్తి కావస్తున్న, సీజన్ ముగిసినప్పటికీ కూడా పంట పెట్టుబడి సాయం రైతు భరోసా నిధులను జమ చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా రైతు ఐక్యవేదిక నాయకులు వేముల కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాన్ని ఎన్నికలకు ముందు రైతులు ఎలాంటి కోరికలు కోరలేదని, రైతుల ఓట్లు దండుకోవడానికి హామీ ఇచ్చి గద్దెనెక్కాక హామీలను నెరవేర్చాల్సి ఉండగా పూర్తిగా నిర్లక్ష్యం వహించి రైతులను రోడ్డుపాలు చేశారని, హామీల అమలును వెంటనే భేషరతుగా అమలు చేయాలని లేని పక్షంలో రైతులు రాష్ట్రం నలుమూలల నుంచి తరలివచ్చి ముఖ్యమంత్రి నివాసాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన రైతాంగం 4 గంటల పాటు తమ ఆవేదనని ప్రభుత్వానికి వినిపించేలా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆందోళన చేస్తున్న రైతుల వద్దకు వచ్చి రైతుల డిమాండ్ల ను కలెక్టర్ దృష్టికి రైతులు తెలుపగా సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వానికి రైతుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడంతో రైతులు తమ నిరసనను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో రైతు ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షులు మిట్టపల్లి తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కర్నే రాజేందర్, బందెల మల్లన్న, బద్దం మహేందర్ రెడ్డి, గడ్డం రాజరెడ్డి, ఐలేని సాగర్ రావు, ఏలేటి నర్సింహారెడ్డి,ఉదిగిరి ఆదిరెడ్డి, చిలివేరి తిరుపతి, దబ్బా రమేష్, సురకంటి అంజిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యామిలీ డీటెయిల్స్ సర్వే వివరాలు పకడ్బందీగా సేకరించాలి

సూర్య రాజన్న సిరిసిల్ల



ఫ్యామిలీ డీటెయిల్స్ సర్వే వివరాలు పకడ్బందీగా సేకరించాలని జిల్లా ప్రత్యేక అధికారి, వైద్య కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ డైరెక్టర్ ఆర్వీ కర్ణన్ ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం మున్సిపల్ ఐదో వార్డులో కొనసాగుతున్న ఫ్యామిలీ డిజిటల్ సర్వేను జిల్లా ప్రత్యేక అధికారి, వైద్య కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ డైరెక్టర్ ఆర్వీ కర్ణన్ శనివారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వేలో భాగంగా అధికారులు, సిబ్బంది సేకరిస్తున్న వివరాలు, పత్రాలు పరిశీలించి, పలువురు స్థానికులతో మాట్లాడారు. అధికారులు, సిబ్బంది ప్రతి కుటుంబం వివరాలు తీసుకోవాలని, జనన, మరణ వివరాలు అప్డేట్ చేయాలని సూచించారు. ఫోటోలు తీసుకోవాలని ఆదేశించారు.

**-వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి**

ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రత్యేక అధికారి, వైద్య కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ డైరెక్టర్ ఆర్వీ కర్ణన్ పేర్కొన్నారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రధాన దవఖానను వైద్య కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ డైరెక్టర్ ఆర్వీ కర్ణన్ శుక్రవారం పరిశీలించేందుకు రాగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ పుష్పగుచ్ఛం అందించి, స్వాగతం పలికారు. అనంతరం ఓపీ రిజిస్ట్రేషన్ కౌంటర్ ను పరిశీలించి, రోజూ ఎంత మంది వస్తున్నారో ఆరా తీశారు. వివరాలు ఆన్లైన్ లో నమోదు చేస్తుందగా పరిశీలించారు. ఆసుపత్రిలోని ఆపరేషన్ థియేటర్, ప్రసూతి విభాగం, బ్లడ్ బ్యాంక్, మేల్ వార్డ్, ఫిమేల్ వార్డ్, డయాలసిస్ వార్డ్ లను పరిశీలించి, రోజు ఎంత మందికి సేవలు అందిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో రమేష్, ఎస్ డి సి రాధాభాయ్,జీజీహెచ్ సూపరింటెండెంట్ లక్ష్మీనారాయణ, డిప్యూటీ సూపరింటెండెంట్ సంతోష్, డీ ఎంహెచ్ఓ వసంత రావు, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ మీర్జా ఫసహత్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ ఫ్యామిలీ హెల్త్ కార్డుల సర్వే లో పాల్గొన్న కలెక్టర్ సత్య ప్రసాద్

సూర్య కోరుట్ల రూరల్



రాష్ట్ర అత్యంత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన డిజిటల్ హెల్త్ కార్డులు సర్వే లో భాగంగా శుక్రవారం రోజున జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం సర్పరాజుపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ ఇంటింటి సర్వే లో అధికారులతో కలిసి పాల్గొన్నారు. డిజిటల్ ఫ్యామిలీ హెల్త్ కార్డులకు కుటుంబ వివరాలు పక్కాగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామంలోని ప్రతి ఇంటిని పరిశీలిస్తూ కుటుంబం నిర్ధారణ వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా పక్కాగా నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, తహసిల్దార్, ఎంపీ ఓ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మచారిణి రూపంలో అమ్మవారు దర్శనం

సూర్య జగిత్యాల



జగిత్యాల జిల్లా కేంద్రంలోని గోవిందుపల్లి నవ దుర్గా నగర్ లో కొలువై ఉన్న నవదుర్గా పీఠ క్షేత్రంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. రెండవ రోజు శుక్రవారం అమ్మవారు బ్రహ్మచారిణి రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. శుక్రవారం దుర్గా సప్తశతి పారాయణం పూలంగి సేవ మాతలచే సామూహిక కుంకుమార్చన చండి హవనం ప్రారంభించారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అలాగే భక్తులు, మహిళలు అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో నవదుర్గా సేవా సమితి ట్రస్ట్ కార్యనిర్వాహక సభ్యులు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

# ఇంటికి నిప్పు అంటుకొని బాలుడు మృతి

## - కుమారుని మృతితో తల్లిదండ్రుల ఆర్తనాధాలు

**సూర్య - మానకొండూర్**

మానకొండూరు మండలం ఈదుల్లగట్టెపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. యూకేజీ చదివే బాలుడు అంగిడి సాయికుమాం (7) మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. మృతిని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల సమాచారం మేరకు ఈదుల్లగట్టెపల్లి గ్రామానికి చెందిన అంగిడి అనిత - రాజులకు కూతురు రితిక, కుమారుడు సాయికుమార్ ఇద్దరు పిల్లలు ఉన్నారు. తండ్రి ఆటో నడుపుతుండగా, తల్లి ఊరూరా తిరుగుతూ కూరగాయలు అమ్ముతుంది. వాటితోపాటు వీరు టార్పాలిన్ కవర్లును కిరాయికి ఇస్తూ జీవనం సాగిస్తున్నారు. కాగా శుక్రవారం విద్యుత్ వైర్ల ద్వారా ఇంటి వెనకాల ఉన్న పందిరికి నిప్పు అంటుకొని ప్రమాదం జరిగినట్లు తెలిపారు . ఇంట్లో ఉన్న టార్పాలిన్ కవర్లు నిప్పు అంటుకొని ఇల్లు మొత్తం మంటలు చెలరేగాయన్నారు. ప్రమాదం సమయంలో సాయికుమార్ ఇంట్లో నిద్రిస్తూ ఉండడంతో ఒక్కసారిగా అమ్మ అని పిలవడంతో బయట ఉన్న అమ్మ అంగిడి అనిత ఇంట్లోకి వెళ్లేసరికి పొగతో ఇల్లు మొత్తం అలుము కుందన్నారు. కాపాడే ప్రయత్నం చేస్తున్న సమ యంలో మంటలు ఎక్కువవడంతో లోపలికి పోలేని పరిస్థితి ఏర్పడింది. బాలుడు ని కాపాడే క్రమం లో అనితకు చిన్నచిన్న గాయాలయ్యాయి. బాలుడు మంటల వేడికి బయటకు రాలేక పక్కన ఉన్న వంట గదిలోకి వెళ్లి దాక్కున్నాడు. టార్పాలిన్ కవర్లు అన్నిటికి మంటలు వ్యాపించడంతో గదిలో ఉష్ణోగ్రత పెరిగిపోయింది. సమాచారం తెలుసు కున్న ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని



మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అప్పటికే సాయికుమార్ చనిపోయి విగతజీవిగా పడి ఉన్నాడు. కుమారుని మృతితో తల్లిదండ్రుల ఆర్తనాధాలు మిన్నంటాయి.సిఐ స్వామి సంఘ టన స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కరీంనగర్ ప్రభుత్వాసు పత్రికి తరలిస్తున్నట్లు చెప్పారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

## గాయత్రి దేవిగా అమ్మవారి దర్శనం

**సూర్య, హుజురాబాద్**



దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శు క్రవారం అమ్మవారిని గాయత్రి దేవిగా అలంకరించి వేద పండితులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. హుజురాబాద్ పట్టణ శివారులోని రంగనాయకుల గుట్ట వద్ద గల పాటిమీద ఆంజనేయ స్వామి, సరస్వతి మాత ఆలయ ఆవరణలో దేవి నవరాత్రి ఉత్సవాలు భక్తుల పూజల మధ్య ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారి తిరునగరి తిరుమలేష్ తెలిపారు. రెండవ రోజు అమ్మవారిని గాయత్రి మాతగా అలంకరింప చేసి సాంప్రదాయ బద్ధంగా పూజలను చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



## ఘనంగా కోర్టులో బతుకమ్మ సంబరాలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ కోర్టు ఆవరణలో బతుకమ్మ సంబరాలను శుక్రవారం ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి హుజురాబాద్ ఇంచార్జీ సీనియర్ సివిల్ జడ్జీ కె. వెంకటేష్, మున్సిఫ్ మేజిస్ట్రేట్ జి. స్వాతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహిళా న్యాయవాదులు, కోర్టు మహిళా ఉద్యోగులు రంగురంగు పూలతో బతుకమ్మలను అలంకరించారు. న్యాయవాదుల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బహుమతుల ప్రధానం చేశారు. మొదటి బహుమతి జూనియర్ సివిల్ జడ్జీ కోర్టుకు, రెండవ బహుమతి రెండవ అదనపు మేజిస్రేట్ కోర్టు, మూడవ బహుమతి మొదటి అదనపు మేజిస్ట్రేట్ కోర్టు, కన్సోలేషన్ బహుమతులు బార్ అసోసియేషన్ సీనియర్ సివిల్ జడ్జీ కోర్టులు దక్కించుకున్నాయి. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోస్కుల శ్రీనివాస్, బత్తుల తిరుపతి, బండి రమేష్, ఏజిపి గుర్రం శ్రీనివాస్, ముక్కెర రాజు, నల్ల భూమిరెడ్డి, బండి కళాధర్, లక్ష్మణ మూర్తి, శ్రీధర్ బాబు, ముస్తఫా, సాంబమూర్తి, యం. సదయ్య, నూతల శ్రీనివాస్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం

**సూర్య, ఇల్లందకుంట**



స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్, డిఎంహెచ్ఓ, డిప్యూటీ డిఎంహెచ్ఓ ఆదేశాల మేరకు ఇల్లందకుంట మండల పరిధిలో గల ప్రతి గ్రామపంచాయతీ సఫాయి కార్మికులకు ప్రత్యేక కంటి పరీక్షలు నిర్వహించామని మండల వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్ తెలిపారు. వారి కంటి లోపల ఉన్న కంటి సమస్యలను గుర్తించి క్యాటరాక్ట్, కంటి పొరల సమస్యలు ఉన్నవాళ్ళకు ఆపరేషన్ కి రిఫర్ చేశామన్నారు. ఆప్తాల్మిక్ ఆఫీసర్ జలంధర్ వారికి అద్దాలను అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ తులసీదాస్, డాక్టర్ కళ్యాణ్ , ఆప్తాల్మిక్ ఆఫీసర్ జలంధర్, ఎంపీడీఓ పుల్లయ్య, ఎంపీఓ రాజేశ్వర్ రావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## సెయింట్ జార్జ్‌లో ఎన్.సి.సి ట్రైనింగ్ క్యాంప్

**సూర్య కొత్తపల్లి**

కరీంనగర్‌లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాలలో అక్టోబర్ 2 న ఎన్.సి.సి యాన్యు వల్ ట్రైనింగ్ క్యాంప్-1 మొదలైంది, ఇందులో భాగంగా ఎన్.సి.సి క్యాడెట్స్ కి డ్రిల్, మ్యాప్ రీడింగ్, ఫైరింగ్, సోషల్ యాక్టివిటీస్, ట్రైనింగ్, కల్చరల్ ఆక్టివిటీస్ మొదలవగునవి నేర్పించడం జరుగుతుంది. అక్టోబర్ 11, 2024 వరకు ఈ ట్రైనింగ్ క్యాంప్ ఉంటుందని ఎన్.సి.సి కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ డేనియల్ లాడ్జింగ్ తెలిపారు. మరియు ఈ క్యాంపుకి ఆతిథ్యం ఇచ్చినటువంటి పాఠశాల చైర్మన్ డా.పి .ఫాతిమా రెడ్డి కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆఫీసర్ రాకేశ్వర్ జస్వల్ , ఎస్ఎం సర్ సాగర్ సింగ్, పి.ఎ. స్టాఫ్, ఏ.ఎన్.ఒ లు పాల్గొన్నారు.

## రాయల్ సీడ్స్ సందర్శన కేంద్రం సక్సెస్

**సూర్య కొత్తపల్లి**



కొత్తపల్లి మండలం కేంద్రంలో రాయల్ సీడ్స్ రైతు ఒగ్గరి రాజమల్లు చేనులో పత్తి ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టెర్టరీ మేనేజర్ బోడిగే చంద్రశేఖర్ మాట్లాడుతూ రాయల్ సీడ్స్ పెద్ద పెద్ద కాయలు కలిగి ఉండి రసం పీల్చే పురుగులను సమర్థ వంతగా అరికట్టి రైతులు అధిక దిగుబడిలను సాధించడానికితోటుపడుతుందన్నారు. రైతులందరూ రాయలసీడ్స్ పత్తి వేసి అధిక దిగుబడి పొంది తమ జీవితాలను మార్చుకోవాలని కోరారు. రాయల్ సీడ్స్ అధిక దిగుబడును ఇస్తుందని వారుచెప్పారు . ఈ కార్యక్రమం లో డిస్టిబ్యూటర్ మహేశ్వర ఆగ్రో ఏజెన్సీస్ శ్రీనివాస్ గారు %ూ% మల్లారెడ్డి ఫర్టిలైజర్ సంజీవుకుమార్ మణికంఠ ఫర్టిలైజర్ ఐలయ్య ఏరియా సేల్స్ ఆఫీసర్ శ్రీనివాస్. రమేష్ సాగర్ కార్యక్రమం లో కొక్కారకుంట ఒన్నారం కట్నపల్లి మోతె రంగసాయిపల్లి రుద్రారం రాణిపూర్ వెలిచాలా వెదిరా . తదితర నాలుగు మండలాల చెందిన 512మంది రైతులు పాల్గొన్నారు

## కొత్తపల్లి లో డిజిటల్ కార్డు సర్వే

**సూర్య కొత్తపల్లి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేలో భాగంగా కొత్త పెల్లి మున్సిపాలిటీలో 12వ వార్డులో జరుగుతున్నటువంటి ఫ్యామిలీ డిజిటల్ కార్డు కు సంబంధించిన సర్వేలో భాగంగా కొత్తపెల్లి మున్సిపాలిటీకి అడిషనల్ కలెక్టర్ ప్రాఫుల్ దేశాయ్ , ఈ కార్య క్రమంలో RDO మహేశ్వర్ మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు,కమిషనర్ వేణుమాధవ్ , మరియు స్థానిక కౌన్సిలర్ వేముల కవిత శేఖర్ కట్ల సుధాకర్ మరియు మున్సిపల్ అధికారులు ఇతర అధికారులు ఈ సర్వేలో పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు మాట్లాడుతూ కొత్తపల్లి మున్సిపల్ పట్టణంలో అన్ని వార్డుల ప్రజలు డిజిటల్ కార్డ్ సర్వే కొరకు వచ్చిన వారికి మీ యొక్క ఫ్యామిలీ మెంబర్స్ అందరి పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు మరియు ఆధార్ కార్డు రేషన్ కార్డుకు సంబంధి ంచిన వివరాలు అన్నీ దగ్గర ఉంచుకోవాలని తెలియజేశారు.

## మెరుగైన సమాజం కోసం శ్రీ సరస్వతీ విద్యాపీఠం

### - సరస్వతి శిశు మందిర్ అభివృద్ధికి సహకరిస్తా

### - కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



విద్యా బోధనలో విశేషమైన కృషి సలుపుతున్న సరస్వతీ శిశు మందిర్ పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఈరోజు పాఠశాల ప్రతినిధి బృందం కేంద్ర సహాయ మంత్రిని కలిసి వినతి పత్రము సమర్పించిన సందర్భంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. విద్యా భారతి అఖిల భారతీయ శిక్షా సంస్థాన్ దేశవ్యాప్తంగా శ్రీ సరస్వతి శిశు మందిరాలను నిర్వహిస్తుందని విద్యా భారతి అనుబంధంగా తెలంగాణలో శ్రీ సరస్వతి శిశు మందిర్ ద్వారా 176 పాఠశాలలు నిర్వహింపబడుతున్నాయి, తెలంగాణలో 10 పాఠశాలలు నిర్వహిస్తున్నట్లు అందులో ఈ పాఠశాలలను సీబీఎస్ఈ స్థాయిలో ఇంటర్నేషనల్ స్కూల్ గా నిర్వహించేందుకు సంకల్పించగా అందులో కరీంనగర్ సరస్వతి శిశు మందిర్ ఉండడం ముదావహమని అన్నారు. మెరుగైన సమాజం కొరకు కృషి చేస్తున్న శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలను త్వరలో సందర్శించి అభివృద్ధికి తగిన సహాయ సహకారాలు అందిస్తానని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో సరస్వతి శిశు మందిర్ విద్యా పీఠం పాలకమండలి సభ్యులు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, ఎలగందుల సత్యనారాయణ, పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బల్మూరి కరుణాకర్ రావు, కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, కొండా గంగాధర్, తాటి రాజేశ్వరరావు, రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, ప్రధాన ఆచార్యులు సముద్రాల రాజమౌళి, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సత్యనారాయణ

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ గ్రామంలోని మానకొండూర్ ప్రజాభవన్ కార్యాలయంలో శు క్రవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 81మంది లబ్ధిదారులకు 21 లక్షల విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ ఈ కార్యక్రమ ంలో తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పోలు రాము, సంపత్, పోలు రమేష్, శ్రీనివాస్, సురేష్, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## మన్నెంపల్లిలో శుక్రవారం ( ఫ్రై డే ) సభ

**సూర్య తిమ్మాపూర్**




కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో శుక్రవారం అంగన్వాడీ కేంద్రం -2 లో జిల్లా కలెక్టర్ ప్రతిష్టత్మాకంగా చేపట్టిన శుక్రవారం ఫ్రై డే సభ ను మన్నెంపల్లిలొ శుక్రవారం సభ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమనికి అంగన్వాడీ సూపర్వైజర్ పద్మ, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, అంగన్వాడీ టీచర్ గుంటి అండల్ పిల్లల తల్లులతో వారు మాట్లాడుచు తల్లులు పిల్లలను శ్రద్ధ తో చూసుకోవాలి, అంగన్వాడీ కేంద్రం లో పిల్లలకు, గర్భిణీలకు ఇస్తున్న ప్రోటీన్స్, బాలామృతం, ఎగ్స్, పాలు, తీసుకోవాలని , పిల్లలకు అన్నప్రాసన చేయడం జరిగింది, ఈ కార్యక్రమం లో తల్లులు, ఎ ఎన్ ఎం , ఆశ వర్కర్స్, ఆయాలు తదితరులు పాల్గోన్నారు.

## వైభవంగా దుర్గా భవానీ నవరాత్రోత్సవాలు

### - మహేశ్వరీ అలంకరణలో అమ్మవారు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ మండలం నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో దుర్గాభవానీ నవరాత్రులు వైభవంగా ప్రారంభమైనాయి. రెండవ రోజైనా శుక్రవారం దుర్గాభవానీ అమ్మవారు మహేశ్వరీ అలంకరణలో నంది వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు, ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక హారతులిచ్చి పూజలు నిర్వహించారు. అమ్మవారి దీక్షదారులకు, భక్తులకు అన్నప్రసాధ వితరణ చేసారు, ముత్తాదువలు అమ్మవారిని దర్శించుకుని చీరేసారే పెట్టి ఓడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి బాధ్యులు, భక్తులు పాల్గోన్నారు.

## ఇందిరా మహిళా శక్తితో మహిళల ఆర్థికాభివృద్ధి

**- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల అర్బన్**

ఇందిరా మహిళా శక్తితో మహిళల ఆర్థిక అభివృద్ధి సాధ్యపడుతుందని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం జగిత్యాల పట్టణం 16వ వార్డు లో పోరాండ్ల గ్రామ శ్రీ సాయి స్వశక్తి మహిళ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మి బోటిక్ ,లేడీస్ క్లాత్ హౌస్ ను ,37వ వార్డు లో వెల్దుర్తి గ్రామ అరుందతి స్వశక్తి సంఘం ఆధ్వర్యం లో శ్రీ కృతి ఎంబ్రాయిడరీ లేడీస్ టైలర్ షాప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల ద్వారా మహిళ సంఘాల సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందడం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగా మహిళా సంఘాల వారికి బ్యాంకుల ద్వారా రుణాలు అందించి, వాటి ద్వారా వారు ఆయా



ఆదయాభివృద్ధి కార్యక్రమాలు చేసుకునేలా తద్వారా వారు ఆర్థికంగా ఎదిగేలా కృషి చేయడం జరుగుతుందన్నారు.మహిళలు నూతన మెలకువలు నేర్చుకొని, సమాజం లో కార్పొరేట్ స్థాయి వ్యాపారాన్ని తట్టుకొని అభివృద్ధి చెందాలని, నిరంతరం నేర్చుకోవడం, సాధన ద్వారా సాధ్యపడుతుంది అని అన్నారు. సమాజంలో ప్లాస్టిక్ నిర్మూలన మహిళల తో సాధ్యం అన్నారు.మహిళ సంఘాల స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేయటం ద్వారా సమాజ సేవాతో పాటు, లాభార్జన సాధ్యం అని అన్నారు.మహిళల ఆర్థిక అభివృద్ధికి, సహకారంకు తన వంతుగా పూర్తి మద్దతు ఉంటుంది అని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,ఏపీఎం గంగాధం,కౌన్సిలర్‌లు కూతురు రాజేష్, కూసరి అనిల్,తోటమల్లికార్జున్,కృధసు నవీన్, పిట్ట ధర్మరాజు,అల్లే గంగ సాగర్,నక్కల రవీందర్ రెడ్డి,సి.సి.లు రవిందర్,మరియా, గంగారాం, సాగర్,గంగారెడ్డి నాగిరెడ్డి,బుర్ర ప్రవీణ్,ఆనంద్ రావు,ఎర్ర నర్సయ్య,శ్రీరామ్ భిక్షపతి, రామకృష్ణ రెడ్డి, అడేపూ సత్యం,శేఖర్, గుంటి రవి,నక్క హరీష్,తిరుపతి,మహిళ సమాఖ్య అధ్యక్షురాలు యం.సత్తవ్వ, వి.ఓ.ఏ.లు గంగ జల, రమ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లోని ప్రధాన కూడళ్లను సుందరంగా తీర్చిదిద్దాలి

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సూర్య - కథలాపూర్**

మూడు మండలాల పరిధిలోని ప్రతి గ్రామాలలోని ప్రధాన కూడళ్ల వద్ద సరికొత్త శోభ సంతరించుకునేలా, అతి సుందరంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని రైతు వేదిక ఆవరణలో కథలాపూర్, భీమారం, మేడిపల్లి మండలాల ప్రత్యేక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న బతుకమ్మ, దసరా , దీపావళి పండగ ఉత్సవాలకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు ఘనంగా చేయాలని అధికారులను ఆదేశించారు.ఆయా గ్రామాల్లోని కార్యదర్శులు, ఇంచార్జిలకు ఏమైన సమస్యలు ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో జాప్యం జరగడం వలన గ్రామాలలో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుండగా గ్రామాలను తీర్చిదిద్దే బాధ్యత మీపై ఉందని అన్నారు. విద్యుత్ వైర్ల కింద ఏపుగా పెరిగే మొక్కలను కాకుండా పూల మొక్కలు, పండ్ల మొక్కల వంటివి నాటాలని సూచించారు. నేటి నుండే గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్ చేపట్టి పారిశుధ్య నిర్వహణ, ప్రతీ వాడలలో, ప్రధాన కూడళ్ళ వద్ద వీడి లైట్లు వెలిగేలా చూడాలని, ప్రభుత్వం అందించే సూచనలు, సలహాలు తప్పకుండా పాటించి ముందుకు వెళ్ళాలని పేర్కొన్నారు.గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే నేటి నుంచే వాటిని పరిష్కరిస్తూ పండగ నాటికి సరియైన ఏర్పాట్లు చేయాలని, గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి లోటు పాట్లు లేకుండా చూడాలని ప్రతీ రోజూ గ్రామాల్లో శానిటేషన్ పనులు నిర్వహించి, పిచ్చి మొక్కలు లేకుండా చూడాలని, సీసీ రోడ్డు, డ్రైనేజీ వ్యవస్థ సరిగా ఉండేలా చూడాలని పేర్కొన్నారు.గ్రామాల్లో రోడ్డు కు ఇరువైపులా పిచ్చిమొక్కలను తొలగించాలని గ్రామాల్లో పచ్చదనం ఉండేలా రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటాలని అన్నారు.

**సర్టిఫికెట్‌ల జారీలో అలసత్వం తగదు**

కొన్ని గ్రామాల్లో ప్రజలకు సర్టిఫికేట్‌ల జారీ విషయంలో అధికారులు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తన దృష్టికి వచ్చిందని, అధికారులు విద్యార్థులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సర్టిఫికెట్ లను సత్వరమే జారీ చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డిపివో రఘు వరన్, ఆర్ డి వో నక్క శ్రీనివాస్, కథలాపూర్, మేడిపల్లి, భీమారం తహశీల్దార్‌లు విజయ్ కుమార్, వసంత,రవికిరణ్, ఎంపిడివో శంకర్, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

## పద్మశాలి సంఘ భవన నిర్మానానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కల్వకుంట్ల

**సూర్య-కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని పద్మశాలి సంఘం భవనానికి శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యా సాగర్ రావు శంకుస్థాపన చేశారు. పద్మశాలి సంఘ భవన నిర్మాణానికి 50 లక్షల నిధులు బీఆర్ఎస్ గవర్నమెంట్‌లో మంజూరు కాగా, వారికి ప్రభుత్వ భూమిని అందించి, ఆ యొక్క భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొండ లక్ష్మణ్ బాపుజి మనందరికీ ఆదర్శప్రాయులని, నేతన్నలకు మంచి రోజులు రావాలని కోరారు అని,రాష్ట్ర ప్రభుత్వం చేనేత వస్త్రాల ఉత్పత్తిని ప్రోత్సహించాలని, గతంలో కేసీఆర్, నేతన్నల ఆత్మహత్యలు ఆగాలని తీవ్ర కృషి చేశారని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు కోరుట్ల పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు, గుంటుక ప్రసాద్, జగిత్యాల జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, గుంటుక సంబమూర్తి, చాప కిశోర్, బాలే నర్సయ్య, గడ్డం మధు, జక్కుల ప్రసాద్, ఎక్కలదేవి నవీన్, జిల్లా ధనుంజయి, మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, ఏ.యి జగదీశ్వర్, సంఘ సభ్యులు, పద్మశాలి కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మ రక్షణకు కరాటే దోహదపడుతుంది

**- డి.ఎస్.పి ఉమామహేశ్వరరావు**

**సూర్య మెట్‌పల్లి**

ఆత్మ రక్షణకు కరాటే దోహదపడుతుందనీ మెట్‌పల్లి డి.ఎస్.పి ఉమా మహేశ్వరరావు అన్నారు. పట్టణంలోని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలోని జపాన్ కరాటే ఫోటో ఫెడరేషన్ ఆధ్వర్యంలో కరాటే బ్లాక్ బెల్ట్ గ్రేడింగ్ టెస్టు జగిత్యాల జిల్లా చీఫ్ ఇన్స్ట్రక్టర్ పసునూరి అవినాష్ తెలంగాణ స్టేట్ చీఫ్ ఇన్స్ట్రక్టర్ ఎంఎస్.పాషా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ బెల్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ముఖ్య అతిథిగా హాజరైన డి.ఎస్.పి. ఉమామహేశ్వరరావు, సీఐ నిరంజన్ రెడ్డి చేతుల మీదుగా బెల్టులు ప్రశంస పత్రాలు అందజేశారు.అనంతరం డి.ఎస్.పి మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక కరాటే దశ నుండి నేర్చుకున్నట్లయితే శారీరక దృఢత్వం మానసికల్లాసంతో పాటు ఆకతాయిల నుండి తమను తాము రక్షించుకోవచ్చు అని అన్నారు ప్రతి తల్లిదండ్రులు పిల్లలకు చిన్నప్పటినుండి కరాటే నేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ డైరెక్టర్ ప్రభాకర్, ఆల్ రౌండర్ పి.డి గంగాధర్, సూపర్ ఇండెంట్ నరసింహారెడ్డి విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## రత్నాకర్ రావు సేవలు మరువలేనివి

**- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య, ధర్మపురి**



మాజీమంత్రి స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు జయంతిని పురస్కరించుకొని శుక్రవారం ధర్మపురిలోని రత్నాకర్ రావు విగ్రహం వద్ద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు. రత్నాకర్ రావు తనయుడు జువ్వాడి కృష్ణా రావుతో కలిసి రత్నాకర్ రావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మంత్రి శ్రీధర్ బాబు ద్వారా తనకు రత్నాకర్ రావు పరిచయమని అన్నారు. తాను ఎన్నికల్లో ఓటమి చెందినప్పుడు ఎంతో ధైర్యాన్ని అందించిన మహెూన్నతమైన వ్యక్తి అని అన్నారు. రైతులు ఏ పంటలు వేస్తే అధిక లాభాలు పొందు తారో రైతులకు సూచనలు ఇచ్చే వారన్నారు. సాగు, తాగునీటి కోసం జువ్వాడి కృషి చరిత్ర పుటలలో నిలిచిపోతుందని అన్నారు.

**రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాలునికి ఆర్థిక సాయం**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన ధర్మపురి పట్టణానికి చెందిన మల్లికార్జున్ ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం శ్రీవాణి విద్యాలయం, అంగ్లోవేదిక్ కన్వెంట్ హై స్కూల్ యాజమాన్యాల ద్వారా సేకరించిన 65 వెల రూపాయల నగదును లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సంగి సత్యమ్మ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనభట్ల దినేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీరామ ఛారిటబుల్ ట్రస్ట్ ఆపన్న హస్తం

**సూర్య పెగడపల్లి**



అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు శ్రీరామ చారిటబుల్ ట్రస్ట్ ఆపన్న హస్తం అందించింది. మండలంలోని నంచర్ల గ్రామానికి చెందిన కొత్తపల్లి గంగవ్వ కిడ్నీల సమస్యతో బాధపడుతున్నది. ఆర్థిక స్తోమత లేని గంగవ్వకు చికిత్స కోసం సహాయం కోరగా శ్రీరామ చారిటబుల్ ట్రస్ట్ స్పందించి దాతలు నుండి విరాళాలు సేకరించి 28,200 గల చెక్కును శుక్రవారం గంగవ్వకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఛైర్మన్ పెంట శ్రీనివాస్, చేపూరి మల్లేష్ గౌడ్, పి.చంద్రశేఖర్, బృందావన్ చిట్స్ డైరెక్టర్ సిహెచ్,చంద్ర శేఖర్, బాల్ రెడ్డి పాల్గొన్నారు.

## వరద కాలువలో మృతదేహం లభ్యం

**సూర్య - కథలాపూర్**

చింతకుంట గ్రామానికి చెందిన మల్లేశం రెండు రోజుల క్రితం అదృశ్యమై ఎట్టకేలకు ఆయన శవంను ఆచూకీని పోలీసులు కనుగొన్నారు. రెండు రోజులుగా ప్రమాదవశాత్తు వరద కాలువలో పడి ఉంటాడని భావించి జాలర్లచే తీవ్రంగా గాలింపు చర్యలు చేపట్టారు. మేడిపల్లి మండలం కొండపూర్ గ్రామంలోని వరదకాలువలో మల్లేశం శ వమేనని నిర్ధారించి అక్కడే పోస్ట్ మార్టం నిర్వహించినట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు.

## జర్నలిస్టులకు అండగా ప్రెస్ క్లబ్

**సూర్య మెట్‌పల్లి**



ఆపదలో ఉన్న జర్నలిస్ట్‌లకు మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా (టీయూడబ్ల్యూజే ఐజేయు) అండగా నిలుస్తుందని మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్ష, కార్యదర్శులు ఆగ సురేష్, భూరం సంజీవ్‌లు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందిన ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు దాసం కిషన్ కు ప్రెస్ క్లబ్ తరుపున 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇది వరకు దాదాపుగా 10 మంది జర్నలిస్టు లకు వివిధ రకాల సహాయాన్ని అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మాసుల ప్రవీణ్, మహ్మద్ అజీమ్, సంయుక్త కార్యదర్శి జంగం విజయ్,కోశాధికారి మక్సుధ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జోరిగే శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు ఎస్ కే సాజిద్,ఆదిల్ పాషా,ఎండి ఆఫ్రోజ్, మహేందర్, దికొండ మురళి, బాసెట్టి హరీష్, అజ్మీరా గంగాధర్ నాయక్, మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

**సూర్య-గోదావరిఖని**

సింగరేణి ఆధ్వర్యంలో పట్టణంలోని తిలక్ నగర్ సెంటర్ లో చేపట్టబోయే రోడ్డు విస్తరణ పనులను శుక్రవారం రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ప్రారంభించారు. అదేవిధంగా జవహర్ నగర్, విఠల్ నగర్ పార్క్ వద్ద సమీప కాలనీ వాసులకు సురక్షిత మంచి నీరు అందించేందుకు ఆర్.ఓ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ గోదావరిఖని పట్టణ సుందరీ కరణ కోసం రోడ్ల విస్తరణ పనులు చేపట్టడం జరుగుతుందని ఇందులో భాగంగా తిలక్ నగర్ కూడలి రోడ్డు వెడల్పు పనులను చేపట్టామని తద్వారా నగర అభివృద్ధి తో పాటు ఇరుకుగా ఉన్న రోడ్డు సౌకర్యంగా మారుతుందని తెలిపారు. నిత్యం ఈ ప్రాంతంలో వాహనదారులు, రోడ్డుపై నడుచుకుంటూ వెళ్లే ప్రజలు ప్రమాదాలకు గురవుతున్న దృష్ట్యా రోడ్డు విస్తరణ



పనులు చేపట్టడం జరుగుతుందని వివరించారు. రూ.20 లక్షల వ్యయముతో రెండు ఆర్.ఓ ప్లాంట్ లను ప్రారంభించుకోవడం జరిగిందని, కాలనీ వాసులకు శుద్ధమైన త్రాగు నీరు అందించుటకు ఆర్.ఓ ప్లాంటుతో పాటు రేకుల షెడ్ నిర్మించి గంటకు 2వేల లీటర్ల కెపాసిటి గల ఆర్.ఓ.వాటర్ ప్లాంట్‌ను అతి తక్కువ కాలంలో నిర్మించిన స్థానిక సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ ను ఎమ్మెల్యే అభినందించారు. జిడికె-5 ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ విస్తరణలో భాగంగా ప్రభావిత గ్రామాల, కాలనీల అభివృద్ధికి సింగరేణి అధికారులు ప్రత్యేక నిధులు కేటాయించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఇంకా ఈ కార్యక్రమాల్లో రామగుండం నగర మేయర్ డాక్టర్ భంగి అనిల్ కుమార్, సింగరేణి జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ గారు, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం, ఎస్.ఓ.టు జిఎం రాంమోహన్, పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్, నాయకులు పెదెల్లి ప్రకాష్, దొంత శ్రీనివాస్, బొడ్డు రవీందర్, మౌనిక రాజు, ఎన్విరాన్ మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, ఎజియం ఐఇడి ఆంజనేయులు, ఎస్.సి సివిల్ వర ప్రసాద్, డి.ఎస్.సి వసంత్ కుమార్, సర్వే అధికారి ప్రభాకర్, ఫారెస్ట్ అధికారి కర్ణ, సీనియర్ పిఓ హనుమంత రావు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగుపై అవగాహన

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని చీకురాయి రైతు వేదికలో ఆయిల్ పామ్ సాగుపై మండల వ్యవసాయ అధికారి అలివేణి ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ ఏ ఓ మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంటలో రైతులు తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభాలు పొందవచ్చని తెలిపారు. అలాగే ప్రస్తుతం ఆయిల్ పామ్ పంట పై ప్రభుత్వం 90% సబ్సిడీ ఇస్తుందని, శ్రీరాంపూర్ మండలంలోని పెద్ద రాతు పల్లిలో ఆయిల్ పామ్ ఇండస్ట్రీ కూడా నిర్మాణంలో ఉన్నదని, కావున రైతులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొని రైతులు ఈ లాభాల పంట ను పండించాలి అని కోరారు.అలాగే ప్రస్తుతం డ్రిప్ డిడి కూడా కంపెని భరిస్తుంది కావున ఎకరాకు కేవలం మొక్కల డిడి రూ.1140 రూ.మాత్రమే కడితే సరిపోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వినయ్ కుమార్,రైతులు కుమార్, తిరుపతి, సాంబయ్య,లక్ష్మణ్, కొమురయ్య, రాజేశం పాల్గొన్నారు.

## ఆర్జీ-3 సివిల్ డీజీఎంగా బి.రాజేంద్ర కుమార్

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ -3 సివిల్ డీజీఎంగా బి.రాజేంద్ర కుమార్ శుక్రవా రం సెంటినరీ కాలనీలో బాధ్య తలు స్వీకరించారు. ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకర రావు ని డీజీఎం బి.రాజేంద్ర కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి నియామక పత్రాన్ని అందజేశారు. అధికారులు, సూపర్ వైజర్‌లు ఆహ్వానం పలికి, పుష్పగుచ్ఛం అందించి, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం రీజినల్ సివిల్ క్వాలిటీ విభాగం ఏ.జీ.ఎం. పల్లెర్ల.నాగేశ్వర్ రావు హాజర య్యారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్ఈ పెద్దడ. రాజేంద్రప్రసాద్, రామ కృష్ణ, ఈఈ సాయినాథ్ షిండే, సీనియర్ సూపర్వైజర్స్, సిహెచ్.రవికుమార్, సమ్మయ్య, యాకూబ్ పాషా, బెల్లం శ్రీనివాస్, పోశయ్య,సాయి కిరణ్ గౌడ్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## బీరన్న గుడి ప్రహరి నిర్మాణానికి భూమి పూజ

**సూర్య ఓదెల**

మండలంలోని గూడెం గ్రామంలో గల బీరన్న ఆలయం చుట్టూ ప్రహరి నిర్మాణానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి భూమి పూజ చేశారు. ఆయన మాట్లాడుతూ ఎలక్షన్స్ ముందు కురుమ సోదరులకు ఎమ్మెల్యే విజ్జన్న ఇచ్చిన హామీ మేరకు గుడి ప్రహరి నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివారంపేటలో ప్రభుత్వ పథకాలపై కేరళ టీమ్ పర్యటన

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం ఆదివారంపేట గ్రామంలో శుక్రవారం నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీమ్ సభ్యులు బాల మురళి, సునీల్‌లు పర్యటించారు. కేరళ రాష్ట్రం నుండి వీరు పర్యటనకు ఇక్కడికి వచ్చారు. గ్రామ పంచాయతీ లో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించారు. స్వశక్తి మహిళల పొదుపులు ఇతర అంశాలపై వివరాలు సేకరించారు. ప్రభుత్వ పెన్షన్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి ఎపిడి కొమ్మెర సత్యనారాయణ, ఎంపిడిఓ బద్రి శైలజా రాణి, విజిలెన్స్ ఆఫీసర్ కొమురయ్య, ఎస్ బిఎం సిరిపురం రాఘవులు, ఈసీ రాసపెల్లి లక్ష్మణ్, ఎపిఎం గొట్టే స్వరూప రాణి, టెక్నికల్ అసిస్టెంట్ లింగాల సుప్రియ, మల్క అఖిల, పంచాయతీ సెక్రటరీ వేణుగోపాల్ పాల్గొన్నారు

## మథర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**

మథర్ థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాలలో విధ్యార్థినిలు ,ఉపాధ్యాయులు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. కళాశాల డైరక్టర్ అడవల్లి నవత బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విధ్యార్ధినిలు సాంప్రదాయ దుస్తులు ధరించి రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి సాంప్రదాయబద్దంగా ఆడుతూ చక్కని పాటలతో బతుకమ్మ గొప్పతనాన్ని వివరించారు. కళాశాల డైరెక్టర్ అడవల్లి నవత మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమైన మన బతుకమ్మ పండుగ మహిళలకు అత్యంత ఇష్టమైన పండుగ అని బతుకమ్మ విశిష్టతను వివరించారు . తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి, పువ్వులను దైవంగా భావించే గొప్ప సంస్కృతి తెలంగాణకు మాత్రమే సాధ్యమని అన్నారు. ఈ పండగ ద్వారా ప్రపంచానికి తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను చాటి చెప్పే గొప్ప పండుగ అని, విద్యార్థినిలు పాటలు నేర్చుకుని భావితరాలకు మన ఆచార సాంప్రదాయాలు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాస్, పవన్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



## అంగన్ వాడి సెంటర్‌లో చిన్నారుల పట్ల శ్రద్ధ వహించాలి

**- మంత్రి శ్రీధర్ బాబు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలోని బుధవారపేట్ గ్రామంలో అంగన్ వాడి సెంటర్-1 ను శుక్రవారం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పరిశీలించారు. పాఠశాలలో పిల్లలకు సామ్, మామ్, ఉన్న పిల్లలకు అక్షరాభ్యాసం, బాలామృతం ప్యాకెట్లను మంత్రి శ్రీధర్ బాబు పంపిణీ చేశారు. అనంతరం అంగన్వాడి టీచర్లు బావు శ్రీదేవి, జ్యోతి లు మంత్రి. శ్రీధర్ బాబును సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

## పలువురి కుటుంబాలను పరామర్శించిన మంత్రి

**సూర్య మంథని**



మంథని పట్టణములో మంథని మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య తల్లి మృతి చెందగా మంత్రి శ్రీధర్ బాబు వారి కుటుంబ సభ్యులనిపరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అదేవిధంగా పట్టణంలోని ఎరుకలగూడెంలో ఆకుల నాగరాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని కూడా పరామర్శించి సంతాపం తెలియజేశారు. మంథని మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి కుడుదుల వెంకన్న తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను మంత్రి శ్రీధర్ బాబు పరామర్శించి సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం, మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమా సురేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు ఒడ్నాల శ్రీనివాస్, నరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ కొండ శంకర్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముసుకుల సురేందర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ వీకే రవి, కాంగ్రెస్ నాయకులు పెంటరి రాజు, మందని సత్యం, గుండ పాపారావు, కూర కోటేష్, ఆకుల కిరణ్, రావికంటి సతీష్‌లు పాల్గొన్నారు.

## అటవీ వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా అటవీ అధికారుల ర్యాలీ

**సూర్య మంథని రూరల్**



అటవీ వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా మంథని మండలం ఎక్లాస్పూర్ గ్రామం నందు మంథని రేంజ్ అటవీ సిబ్బంది మరియు ఎక్లాస్పూర్ గ్రామస్తులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంత రం గ్రామస్తులకు వన్యప్రాణుల, వాటి సంరక్షణ గురించి అటవీ అధికా రులు వివరించారు. ఈ కార్యక్రమంలో అటవీ క్షేత్ర అధికారి ఆర్.రాథోడ్, మంథని డి.ఆర్.ఓ ఎన్. రమేష్, ఎండి అఫ్జల్ హుస్సేన్, ఎం నరసయ్య, హనుమంతు, ప్రదీప్ మరియు బీట్ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రోడ్డు కు ఇరువైపుల తుమ్మలు తొలగించారు

**-జిఎం కు కృతజ్ఞతలు తెలిపిన కాలనీ వాసులు**

**సూర్య, సెంటినరీ కాలనీ**





సెంటినరీ కాలనీ మార్కెట్ చౌరస్తా నుండి జేఎన్టీయూ కళాశాల వరకు ఇరుప్రక్కల భారీగా పెరిగిన తుమ్మలను సింగరేణి అధికారులు తొలగించారు. గత నెల 30వ తేదీన రోడ్డు పక్కన పెరిగిన తుమ్ములు ఇబ్బందుల్లో సింగరేణి ఉద్యోగులు అనే కథనానికి ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు స్పందించారు. గత నాలుగు రోజులుగా డోజర్ ట్రాక్టర్ ద్వారా రోడ్డుకు ఇరువైపుల తుమ్మలను తొలగిస్తున్నారు. దీంతో రోడ్డు పక్కన పందులకు, కుక్కలకు ఆవాసం కరువైంది. కాలనీ వాసులు జిఎం నరేంద్ర సుధాకరరావు కృతజ్ఞతలు తెలిపారు.

సూర్య ఎఫెక్ట్

# కాంగ్రెస్ ఆర్ గ్యారంటీలు అమలు చేయాలి

**- నిమ్మపల్లి పోడు భూములలో పేదలకు పట్టాలు ఇవ్వాలి**
**- సిపిఎం గ్రామ మహాసభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టీ స్కైలాబ్ బాబు**

**సూర్య, కోనరావుపేట**

కేంద్ర బీజేపీ మోడీ ప్రభుత్వ విధానాలు కొటే శ్వర్లకు కొమ్ము కాస్తూ పేదలపై భారాలు మోపు తుందనిసీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టి స్కైలాబ్ బాబు విమర్శించారు. శుక్రవారం కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో బడుగుల రాములు అధ్యక్షతన నిర్వహించిన సిపిఎం గ్రామ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సిపిఎం పతాకాన్ని ఎగురవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సిపిఎం అగ్రనేత జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి, మరికొంతమంది అమరవీరుల కు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ సంస్థలను లొంగతీసుకొని ప్రజలకు కల్పించిన హక్కులను కాలరాస్తుందన్నారు. కాశ్మీర్ లోని 370 ఆర్టికల్ ను రద్దు చేసి రాష్ట్రం ను మూడు ముక్కలు చేసి కేంద్రపాలిత ప్రాంతాలుగా మార్చి కాశ్మీర్ ను ఆదాని అంబాని లకు కట్టబెడుతుందన్నారు.మోడీ ఒకే దేశం ఒకే ఎన్నిక పేరున జమిలి ఎన్నికలు నడుపుతామని చెప్పడం రాష్ట్రాల హక్కులను కాలరాయడమేనని విమర్శించారు. రాబోయే రోజు



ల్లో పార్లమెంట్, అసెంబ్లీ, జిల్లా పరిషత్, మండల పరిషత్ గ్రామ పంచాయతి లకు ఒకేసారి ఎన్నికలు జరిపి అడ్డదారిలో అధికారం ను గుంజు కొని రాజ్యాంగంను అపహాస్యం చెయ్యాలని చూస్తున్నారని విమర్శించారు.మతాన్ని, కులాన్ని, ప్రాంతీయ ఘర్షణలను సృష్టించి, ప్రాంతీయ పార్టీలను, రాష్ట్ర ప్రభుత్వంను కూల్చి అడ్డా దారిలో అధికారంలోకి బీజేపి వచ్చిందన్నారు.కాంగ్రేస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలన్నారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం తప్ప ఏ ఒక్క వాగ్దానం సంపూర్ణంగా అమలు కావట్లేదన్నారు ఆరు గ్యారెంటీల అమలు కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి భూషణ్ రమేష్ మాట్లాడుతూ జిల్లాలో సిపిఎం చేపట్టిన ప్రజా ఉద్యమాల ద్వారా పేదలకు డబుల్ రూమ్ బెడ్ రూమ్ ఇండ్లు దక్కాయని చెప్పారు. ఇల్లు రాని నిరుపేదల కోసం మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. నిమ్మపల్లిలో మల్లన్న గుట్టలో పట్టా పాసుబుక్కులు ఇచ్చి ఆ రైతులకి భూమి లేకుండా చేశారని పాసుబుక్కులు ఉన్న రైతులకు భూమి చూపించాలని డిమాండ్ చేశారు. గుడ్డెలుగుల బోడులు 30 ఏళ్ల కిందట పోడు చేసుకున్న పేదలకు అటవీ హక్కుల చట్టం ప్రకారంగా హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరంతరం ప్రజల పక్షాన పోరాడు తున్న సిపిఎం ప్రజలు ఆదరించి వచ్చే స్థానిక ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. అనంతరం నిమ్మపల్లి మల్లు స్వరాజ్యం శాఖ కార్యదర్శిగా జవ్వాజీ విమల సుందరయ్య శాఖ కార్యదర్శిగా బడుగు రాములు ఐలమ్మ శాఖ కార్యదర్శిగా పూజాం జన నువ్వ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు రాజయ్య, సామల దేవయ్య గౌడ్,లచ్చయ్య, జవ్వాజి లక్ష్మి, మ్యాదరి దేవేంద్ర, జవ్వాజి శారద, పూజం నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గా దేవి.... చల్లగా చూడమ్మా

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ, రత్నాపూ ర్, బేగంపేట, పన్నూర్, కల్వచెర్ల, నాగేపల్లి, సింగిరెడ్డి పల్లె, ఆదివారం పేట, రామయ్యపల్లె, లద్నాపూర్ తదితర గ్రామాల్లో శుక్రవారం దుర్గాదేవి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రెండో రోజు దుర్గాదేవి మండపాలలో పూజారులు ప్రత్యేక పూజలు చేశారు. సెంటినరీ కాలనీలోని జోన్-1లో యువకులు దుర్గాదేవి విగ్రహం వద్ద పూజలు నిర్వహించారు. దుర్గాదేవి చల్లగా చూడమ్మా అని మొక్కుకున్నారు.

## మహిళల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**-ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య, కొడిమ్యాల**



మహిళల అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీ పలు పథకాలను తీసుకువచ్చిందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు.జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిర మహిళా శక్తి క్యాంటీన్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ మహిళలు ఆర్థిక చైతన్యం దిశగా అడుగులు ముందుకు వెయ్యాలని సూచించారు వీరికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్, ఎంపీడీవో స్వరూప, ఎపిఎం రాజేష్,నాయకులు, పిడుగు ప్రభాకర్ రెడ్డి, గోగురి మహిపాల్ రెడ్డి, చిలివేరి నారాయణ, మల్లిఖార్జున్ రెడ్డి, స్వామి,సత్యం, కడారి మల్లేశం,మల్లేశ్ యాదవ్,అధికారులు, మహిళ సంఘం సభ్యులు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య.

**సూర్య, ఓదెల**

మండలంలోని గుండ్లపల్లి గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి కుమార్ 53 గత కొన్ని సంవత్సరాల నుంచి మద్యానికి అలవాటు పడి బానిసగా మారాడు. దాంతో ఆరోగ్యం చెడిపోవడంతో జీవితంపై విరక్తి చెంది గత బుధవారం రోజు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు, గమనించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తూ ఉండడంతో పరిస్థితి విషమించి శుక్రవారం రోజు మరణించాడు. కుమారుడు శ్రీకాంత్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై జి అశోక్ రెడ్డి తెలిపారు.

## మానేరు వాగుపై పూర్తయిన తాత్కాలిక రహదారి పనులు

**- గంభీరావుపేట- లింగన్నపేట రాకపోకలు ప్రారంభం**
**- ఊపిరి పీల్చుకున్న వాహనదారులు**

**సూర్య, గంభీరావుపేట**



గంభీరావుపేట-లింగన్నపేట గ్రామాల మధ్యలో మానేరు వాగుపై ఎట్టకేలకు తాత్కాలిక రహదారి పనులు శుక్రవారం పూర్తయ్యాయి. నెల రోజుల నుండి వాహనదారుల తిప్పలు, దూర భారం తగ్గనుంది. భారీ వర్షాలకు వాగు ఉప్పొంగి తాత్కాలిక మట్టి రోడ్డు కొట్టుకుపోయి నెలరోజుల నుండి ప్రజలు నానా అవస్థలు పడ్డారు.20 రోజుల క్రితం జిల్లా కలెక్టర్, సందీప్ కుమార్ ఝా వాగును పరిశీలించి వెంటనే తాత్కాలిక మట్టి రోడ్డు పనులు పూర్తిచేయాలని ఆదేశించడంతో సదరు కాంట్రాక్టర్ పనులలో వేగం పెంచి తాత్కాలిక మట్టి రోడ్డు పనులను పూర్తి చేశారు. శుక్రవారం నుండి వాహనదారులు రాకపోకలను కొనసాగిస్తున్నారు.

## క్రీడల్లో గెలుపోటములు సహజమే

**- సిఐ కృష్ణ**

**సూర్య, సిరిసిల్ల టౌన్**

క్రీడల్లో గెలుపు ఓటములు సహజమేనని,జట్టు కలిసికట్టుగా ఉంటే విజయం సాధించవచ్చని రాజన్న సిరిసిల్ల జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు పుర్మని లింగారెడ్డి,పట్టణ సిఐ కృష్ణలు పిలుపునిచ్చారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అండర్ 14 ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించారు.గత నాలుగు రోజులుగా ఈ క్రికెట్ పోటీలు కొనసాగుతుండగా శుక్రవారం ముగింపు వేడుకలు జరిగాయి.అండర్ 14 క్రికెట్ టోర్నమెంటులో కరీంనగర్ జట్టు విజయం సాధించగా,రన్నర్ గా సిరిసిల్ల టీం నిలిచింది.వీరికి ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులను అందించారు.ఈ సందర్భంగా పూర్మాని లింగారెడ్డి, సిఐ కృష్ణలు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోవటమేలు సమానంగా తీసుకోవాలని ఓటమి రేపటి గెలుపుకు నాంది కావాలని పిలుపునిచ్చారు.టీం ఐక్యతతో ఉంటే విజయం సాధించవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా క్రికెట్ అసోసియేషన్ సభ్యులు ద్యావన పెల్లి రామస్వామి,వంకాయల కార్తీక్,క్యాషియర్ కీసరి నాగరాజు,ప్రశాంత్ రావు,ఎస్జిఎఫ్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**సూర్య, మల్యాల**



మండలంలోని మల్యాల ఎక్స్ రోడ్ వద్ద ఎం.ఎస్ వారియర్స్ క్రికెట్ టోర్నమెంట్ ను స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శుక్రవారం ప్రారంభించారు. అంతకుముందు మల్యాల అంగడి బజార్ నుంచి ఎక్స్ రోడ్ వరకు కార్యకర్తలతో కలిసి బైకు ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మునిందర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి మాజీ జెడ్పిటిసిలు రామ్మోహన్ రావు దారం ఆదిరెడ్డి ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ ఎస్సై నరేష్ మల్యాల సింగల్ విండో చైర్మన్ ముత్యాల రామలింగారెడ్డి కాంగ్రెస్ నాయకులు ముత్యం శంకర్ గౌడ్ నేరెళ్ల సతీష్ రెడ్డి శనిగారం తిరుపతి దిండు ప్రవీణ్ కుమార్ కంచర్ల లక్ష్మణ్ చారి వొల్లాల మల్లేశం మనోజ్ గౌడ్ గుర్రం వెంకన్న గౌడ్ వెల్మ కృష్ణారెడ్డి తాళ్ల హరినాథ్ ముప్పారపు సాగర్ తొట్ల చంద్రశేఖర్ సుల్తాన్ సుదర్శన్ జలంధర్ మర్రి లక్ష్మణ్ పాల్గొన్నారు.

## దుర్గాదేవి ఆలయంలో ఘనంగా కుంకుమ పూజ

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలంలోని మైతాపూర్ గ్రామ (శ్రీగిరి పర్వతం) గనేగుట్టపై కొలువు దీరిన శ్రీ కనకదుర్గాదేవి సన్నిధిలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని లక్ష్మీదేవి రూపంలో అలంకరించి, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కుంకుమ పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.సుమారు 200 మంది మహిళలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.అనంతరం తాజా మాజీ ఎంపీటీసీ రాజనాల మధు కుమార్ భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయుడిపై ఫోక్సో కేసు

**సూర్య, జగిత్యాల**

జగిత్యాలలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిపై మూడు రోజుల క్రితం ఫోక్సో కేసు నమోదు చేసిన విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. పట్టణ పోలీసులు నిందితున్ని అరెస్ట్ చేసి కోర్టు లో ప్రవేశపెట్టగా జగిత్యాల మొదటి అదనపు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జితేందర్ 14 రోజుల రిమాండ్ విధించారు.నిందితుని జగిత్యాల సబ్ జైలుకు తరలించారు. పట్టణంలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న సదరు ఉపాధ్యాయుడు కొంతకాలంగా విద్యార్థులతో వికృత చేష్టలు చేస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. గత కొద్ది రోజులుగా విద్యార్థినిలను అసభ్యంగా తాకడంతో పాటు యూట్యూబ్‌లో వీడియోలు చూపిస్తూ ఇబ్బందులకు గురి చేసినట్లుగా తెలిసింది. విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియడంతో జగిత్యాల పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు.సున్నితమైన అంశం కావడంతో పోలీసులు అత్యంత గోప్యంగా విచారణ చేపట్టినట్లుగా సమాచారం. అయితే నిందితుడు కొద్ది నెలల్లో పదవీ విరమణ పొందనున్నట్టు తెలిసింది.

## తైక్వాండో పోటీలో మాస్టో కళాశాల విద్యార్థినికి గోల్డ్ మెడల్

**సూర్య, కోరుట్ల టౌన్**



శుక్రవారం జగిత్యాలలో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి అండర్-19 తైక్వాండో కరాటే పోటీలో ప్రథమ స్థానంలో స్థానిక మాస్టర్ జూని యర్ కళాశాల ఎంపీసీ ద్వితీయ సంవ త్సరం విద్యార్థిని బోడ నందిని ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ ఆకుల రాజేష్ తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీకి ఎంపికైన బోడ నందినినీ ఉపన్యా సక బృందం అభినందించారు.

## మెడికల్ కాలేజీ విద్యార్థిని సన్మానించిన శ్రీ చైతన్య కళాశాల యాజమాన్యం

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల అర్బన్ కాలనికి చెందిన తుమ్మ రాజేశం కుమార్తె తుమ్మ అక్షితకు మెదక్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఫ్రీ సీటు రావడంతో స్థానిక కోరుట్ల శ్రీ చైతన్య జూనియర్ కళాశాల లో శుక్రవారం సన్మానించారు.వారి కుటుంబ సభ్యులను అభినందించారు ఒక సాధారణ కుటుంబంలో జన్మించి ఎంబిబిఎస్ చదివించడం చాలా గొప్ప విషయం అలాగే తుమ్మ అక్షిత చిన్నప్పటి నుండి డాక్టర్ కావాలనే కలను సాధించడం గర్వకారణం అని అన్నారు. తుమ్మ అక్షిత స్తానిక శ్రీ చైతన్య జూనియర్ కళాశాల కోరుట్లలో 2020-22 ఇంటర్ పూర్తి చేసింది అని కళాశాల యాజమాన్యం పేర్కొంది. ఇట్టి కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కొప్పుల శ్వేత,యాజమాన్యం పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్యం

- వైద్య ఆరోగ్యశాఖ సంచాలకులు ఆర్వీ కర్ణన్
-ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యధిక ప్రసవాలు జరిగేలా కార్యాచరణ
- ఆసుపత్రుల వద్ద మందుల కొరత రాకుండా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలి
- సిరిసిల్ల వైద్య ఆరోగ్య శాఖ పై రివ్యూ నిర్వహించిన ఆరోగ్యశాఖ సంచాలకులు



సూర్య రాజన్న సిరిసిల్ల.
సిరిసిల్ల జిల్లా పరిధిలోని ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్యం అందేలా పటిష్ట కార్యాచరణను అమలు చేయాలని ఆరోగ్యశాఖ సంచాలకులు ఆర్వీ కర్ణన్ అన్నారు. శుక్రవారం ఆరోగ్యశాఖ సంచాలకులు ఆర్వీ కర్ణన్ రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, అదనపు కలెక్టర్లతో కలిసి సిరిసిల్ల వైద్య ఆరోగ్య శాఖ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో జరుగుతున్న ప్రసవాల సంఖ్య, సీజనల్ వ్యాధులు, ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, వైద్య కళాశాల, తెలంగాణ డయాగ్నస్టిక్ సేవలు , ప్రభుత్వ ఆసుపత్రులలో మందుల లభ్యత తదితర వివరాలను సంచాలకులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ సంచాలకులు ఆర్వీ కర్ణన్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యధికంగా ప్రసవాలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, అత్యవసరమైన పక్షంలోనే సి సెక్షన్ ఆపరేషన్లు నిర్వహించాలని అన్నారు.సి సెక్షన్ ఆపరేషన్లను నియంత్రించడంలో గతంతో పోలిస్తే ఇప్పుడు సిరిసిల్ల జిల్లా మంచి పురోగతి సాధించిందని, ఇదే విధానంతో ముందుకు పోవాలని అన్నారు. అధికంగా సి సెక్షన్ ఆపరేషన్లు ప్రైవేట్ ఆస్పత్రులను తనిఖీ చేసి ఆడిట్ నిర్వహించాలని సంచాలకులు అధికారులను ఆదేశించారుజిల్లాలో నూతన ఆసుపత్రుల ఏర్పాటుకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మాత్రమే జరగాలని అన్నారు. పి.సి.ఎన్.బీ యాక్ట్ అమలు జిల్లాలో కట్టుదిట్టంగా నిర్వహించాలని, నూతన స్కానింగ్ సెంటర్లు, పరీక్ష కేంద్రాల ఏర్పాటుకు కమిషనర్ అనుమతి తప్పనిసరని అన్నారు.జిల్లాలోని స్కానింగ్ కేంద్రాల పనితీరు నిరంతరం పర్యవేక్షించాలని, ఆడపిల్లలు భ్రుణ హత్యలు జర్గకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పి.సి.ఎన్.బి యాక్ట్ అమ్మలకు సంబంధించి ఎప్పటికప్పుడు జిల్లా అడ్వైజర్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని అన్నారు.జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద మందుల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతి వ్యాధికి సంబంధించి అవసరమైన మందులు పూర్తి స్థాయిలో ప్రభుత్వం వద్ద అందుబాటులో ఉన్నాయని , జిల్లాలకు కేటాయించే డ్రగ్స్ అవసరమైన ఆసుపత్రుల వద్ద అందుబాటులో ఉండేలాగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద అందుబాటులో ఉన్న డ్రగ్స్ వివరాలపై వైద్యులు అవగాహన కలిగి ఉండాలని, అందుబాటులో ఉన్న డ్రగ్స్ ను మాత్రమే రోగులకు ప్రిస్క్రైబ్ చేయాలని, రోగులు అనవసరంగా బయట ప్రైవేటుగా మందులు కొనాల్సిన అవసరం రావద్దని సంచాలకులు తెలిపారు. డ్రగ్స్ స్టాక్ వివరాలు కట్టుదిట్టంగా నిర్వహించాలని సంచాలకులు అధికారులను ఆదేశించారు.జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ డయాగ్నస్టిక్స్ సేవల వివరాలను తెలుసుకున్నారు. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రి నుంచి శాంపిల్స్ సేకరించి డయాగ్నస్టిక్ సెంటర్ ద్వారా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. రేడియాలజీ విభాగానికి సంబంధించి కూడా పరీక్షల నివేదికలు ఎప్పటికప్పుడు అందజేయాలని అన్నారు. ప్రతి ల్యాబ్ టెక్నీషియన్ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటూ అవసరమైన సేవలు సమర్థవంతంగా అందించేలా చూడాలని అన్నారు.సిరిసిల్ల జిల్లాలోని వైద్య కళాశాల, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మంజూరైన స్టాఫ్, ప్రస్తుతం అందుబాటులో ఉన్న స్టాఫ్ , ఖాళీలు మొదల వివరాలను తెలుసుకున్నారు. వైద్య కళాశాల, అనుబంధ ఆసుపత్రి నిర్మాణ పనులు 2 సంవత్సరాల కాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.సిరిసిల్ల జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకున్న చర్యలను సంచాలకులు పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ఔట్ పేషెంట్ లను నిశ్చితంగా పరిశీలించి వారికి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు తగ్గుముఖం పట్టడం పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన సంచాలకులు, అప్రమత్తత కొనసాగించాలని అధికారులకు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వసంత రావు, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, మెడికల్ సూపరింటెండెంట్లు లక్ష్మీనారాయణ, పెంచలయ్య, డిప్యూటీ సూపరింటెండెంట్ సంతోష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబా భవాని దేవాలయంలో ప్రత్యేక పూజలు

సూర్య రాజన్న సిరిసిల్ల



శరన్నవరాత్రి వేడుకలను పురస్కరించుకొని సిరిసిల్ల పట్టణం నెహ్రూ నగర్‌లో వెలసిన కనకదుర్గ అంబా భవాని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు బోల్లి శ్రీధర్ శర్మ ఆధ్వర్యంలో దేవి నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజు విశేష పూజలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం జరిగిన పూజా కార్యక్రమాల్లో వార్డు కౌన్సిలర్ గుండ్ల పెల్లి రామానుజం, అంబా భవాని ఆలయ అధ్యక్షులు చిలక నారాయణ,కార్యదర్శి గాజుల భాస్కర్,జక్కని సత్యనారాయణ, గుండ్ల పల్లి గౌతం,వెల్ది చక్రపాణి, బూరబాబి,పోలు నారాయణలతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఎల్ ఓ సి మంజూరు చేయించిన ప్రభుత్వ విప్

సూర్య రాజన్న సిరిసిల్ల

సిరిసిల్ల పట్టణం నెహ్రూ నగర్ కు చెందిన సిహెచ్ మల్లేశం అనారోగ్య సమస్యలతో అత్యవసర చికిత్స కోసం ఆస్పత్రిలో జాయిన్ అయ్యారు. మల్లేశం చికిత్స కోసం సహాయం చేయాల్సిందిగా వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నువ్వు సంప్రదించగానే ఆయన తక్షణం స్పందించారు. ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు 75,000 రూపాయల ఎల్ ఓ సి మంజూరు చేయించారు. అత్యవసర ఆరోగ్య చికిత్స కోసం ఎల్ఓసి మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## క్రీడాకారులకు జెర్సీల అందజేత

సూర్య కోనరావుపేట



కోనరావుపేట మండలం వెంకట్రావుపేటలో నిర్వహిస్తున్న కెపిఎల్ క్రికెట్ టోర్నీలో పాల్గొంటున్న పియర్లెస్ ఫైటర్ జట్టు క్రీడాకారులకు కొలనూర్ సింగిల్ విండో చైర్మన్ సంకినేని రామ్మోహన్ రావు శుక్రవారం జెర్సీలను అందజేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న యువత క్రీడల్లో రాణించాలని తన వంతు ప్రోత్సాహం ఇవ్వడం జరుగుతుందన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, రానున్న రోజుల్లో క్రీడాకారులకు మరిన్ని సేవలు అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట బిఆర్ఎస్ నాయకులు జిన్న అనిల్ కుమార్,జాగిరి కిరణ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

సూర్య గంభీరావుపేట



గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా కన్వీనర్ మల్లారపు సంతోష్ రెడ్డి పాల్గొన్నారు. మండలంలో పలు గ్రామాల్లో సభ్యత్వం పూర్తయిన పత్రాలను జిల్లా సభ్యత్వ కన్వీనర్ మల్లారపు సంతోష్ రెడ్డికి అందించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల సభ్యత్వ కన్వీనర్ మద్దుల రాజిరెడ్డి కో కన్వీనర్ మండల ప్రధాన కార్యదర్శి దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ సీనియర్ నాయకులు ప్రశాంత్ రావు సివంది నారాయణ బూత్ అధ్యక్షులు కోక్కు దేవేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు అండగా లయన్స్ క్లబ్

- బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ

సూర్య వేములవాడ



వరద బాధితులకు అండగా ఉంటామని లయన్స్ క్లబ్ అధ్యక్షులు కటకం శ్రీనివాస్ తెలిపారు, నిత్యవసర సరుకులు పంపిణీలో భాగంగా శుక్రవారం వేములవాడ పట్టణంలోని హరిమల ఫంక్షన్ హాల్ లో లయన్ ఎమర్జెన్సీ సర్వీస్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని బుడగ జంగాల కాలనీకి సంబంధించిన బాధితులకు ఒక్కొక్కరికి దాదాపు 4 వేల రూపాయల విలువగల నిత్యవసర వస్తువులు పంపిణీ చేసినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు కటకం శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల వల్ల బుడగ జంగాల వారి కుటుంబాలకు తీవ్రంగా నష్టం వాటిల్లిందన్నారు. ఇలాంటి సమయంలో వరద బాధితులను ఆదుకునేందుకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు, పంపిణీ చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిపల్లి వెంకటేశ్వర్ రావు, మల్టీపుల్ చైర్మన్ హన్మాండ్ల రాజిరెడ్డి,డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ తీగల వెంకటేశ్వర్ రావు, పాస్ట్ రీజినల్ చైర్మన్ గోగికర్ శ్రీనివాస్, జోన్ చైర్మన్ మారం కుమార్, ప్రెసిడెంట్ కటకం శ్రీనివాస్, సెక్రటరీ బాశెట్టి శ్రీనివాస్, కోశాధికారి వరాల వెంకట కృష్ణ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలి

సూర్య సిరిసిల్ల టౌన్




సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎస్సీ వర్గీకరణ చేపట్టి కేంద్రానికి తీర్మానం పంపాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఎంఎస్పి నాయకులు ఆవునూరి ప్రభాకర్ మాదిగ, గుండ థామస్ మాదిగ,మంగల్ చంద్రమౌళి మాదిగ, ఎంఎస్పి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు ఖానాపూర్ లక్ష్మణ్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ యెలగందుల బిక్షపతి మాదిగలు మాట్లాడుతూ ఆగస్ట్ 1న సుప్రీం కోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పుకు సీఎం రేవంత్ రెడ్డి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.ఎస్సీ వర్గీకరణ చేసే హక్కు రాష్ట్ర ప్రభత్వానికి ఉందని సుప్రీం కోర్టు స్పష్టంగా చెప్పిందని,తీర్పు వెలువడిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నట్లు నిండు అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారని అన్నారు.ఎస్సీ వర్గీకరణ ప్రకారం ఉద్యోగ నియామకాలు చేపడుతామని,ప్రస్తుత నోటిఫికేషన్లకు కూడా వాటిని వర్తింపజేస్తామని అవసరం అయితే ఆర్డినెన్సు తీసుకువస్తామని అసెంబ్లీలో హామీ ఇచ్చారని అన్నారు.తీరా ఇప్పుడు రేవంత్ రెడ్డి కమిటీలు వేసి వర్గీకరణను అమలు చేస్తామని ప్రకటించడం సరికాదన్నారు. రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకిస్తున్నట్లు తామంతా భావిస్తున్నామని త్వరలో నల్ల జెండాలతో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపడతామని వారు తెలిపారు.

## పలు సబ్స్టేషన్లో విద్యుత్ అంతరాయం

సూర్య బోయినపల్లి

132/33 కే వి మల్లారం సబ్ స్టేషన్ నుండి వచ్చే 33 కేవీ నంది కమాన్ ఫిడేర్ లైన్‌లో ఎమర్జెన్సీ మెంటైనెన్స్ ఉన్నందున వాటికి ఉన్న సబ్ స్టేషన్లు బోయిన్‌పల్లి, విలాసాగర్ సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలకు బోయిన్ పల్లి, రామన్నపేట, రత్నంపేట, తడగొండ రోడ్ సైడ్, మర్ల పేట, దేశాయ్ పల్లి, విలాసగార్ గ్రామాల్లో శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం జరుగుతుంది. వినియోగ దారులు సహకరించగలరు అని విద్యుత్ ఏ ఈ ప్రశాంత్ కోరారు.

## సూతారీ కార్మికులకు బియ్యం అందజేత

సూర్య కోనరావుపేట



కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలోని సుతారీ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పెంతల శ్రీనివాస్ శుక్రవారం 25 కిలోల రైస్ బ్యాగ్ ను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధి కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బందెల సదానందం గ్రామ నాయకులు పుజం రాజం లింగంపల్లి జాన్ తదితరులు పాల్గొన్నారు.

# 500 రూపాయల బోనస్ తో సన్న రకం ధాన్యం కొనుగోలు

-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ
- జిల్లాలో 258 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
-కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన
-టోకేన్ పద్దతి ప్రకారం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకుని రావాలి
-ధాన్యం రవాణా కు అవసరమైన వాహనాలను సన్నద్ధం చేయాలి
-సన్న రకాల ధాన్యాన్ని ప్రత్యేకంగా కేటాయించిన రైస్ మిల్లులకు తరలింపు
-ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్




**సూర్య రాజన్న సిరిసిల్ల.**

ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024 ధాన్యం కొనుగోలులో సన్న రకం క్వింటాల్ ధాన్యానికి ప్రభుత్వం 500 రూపాయల బోనస్ చెల్లిస్తుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024 ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం పరిధిలో సన్న రకం, దొడ్డు రకాలు వేర్వేరుగా సేకరించేందుకు తీసుకుంటున్న చర్యలు, గన్ని సంచుల లభ్యత , వరి సాగు విస్తీర్ణం, రైతుల సంఖ్య, పంట దిగుబడి, వాటిని ఏ రైస్ మిల్లులకు పంపుతారు మొదలగు వివరాలను కొనుగోలు కేంద్రాల వారిగా కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, జిల్లాలో 3 లక్షల మెట్రిక్ టన్నుల పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందనే అంచనా తో, వీటి కొనుగోలుకు 258 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. సన్న రకం ధాన్యాలు మన జిల్లాలో 24 వేల 600 క్వింటాళ్ల వరకు కొనుగోలు కేంద్రాలకు వస్తాయని అంచనాలు రూపొందించామని, ఏ గ్రామాలలో సన్న రకం దాన్యం సాగు చేశారో, అక్కడి కొనుగోలు కేంద్రాలలో సన్న రకం ధాన్యం కొనుగోలు ప్రత్యేక కౌంటర్లు, కాంటాలు ఏర్పాటు చేయాలని, ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక నెంబర్ కేటాయించాలని, సన్న రకం దాన్యం బ్యాగుల పై ఆ నెంబర్ వేయాలని కలెక్టర్ తెలిపారు. ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏ మాసం ఎంత ధాన్యం దిగుబడి కొనుగోలు కేంద్రాలకు వస్తుందో మండలాల వారిగా ముందస్తుగానే ప్రణాళిక తయారు చేయాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రస్తుత సీజన్ లో గ్రేడ్ ఏ రకం ధాన్యానికి 2320 , సాధారణ రకం ధాన్యానికి 2300 మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. జిల్లాలో అందుబాటులో ఉన్న ఎలక్ట్రానిక్ వేయింగ్ యంత్రాలు, తేమ యంత్రాలు ,ప్యాడి క్లీనర్లు , టార్పాలిన్ లు కొనుగోలు కేంద్రాలకు ఎన్ని అందిస్తున్నారు పూర్తి వివరాలు నివేదిక అందజేయాలని కలెక్టర్ పౌరసరఫరాల శాఖ అధికారిని ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రాల వద్ద సజావుగా కొనుగోలు జరిగేలా కనీసం 5 సిబ్బంది ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలుకు మొత్తం 75 లక్షల గన్ని సంచులు అవసరం ఉన్నాయని, ప్రస్తుతం మన దగ్గర 25 లక్షల 5 వేల గన్ని సంచులు అందుబాటులో ఉన్నాయని, మిల్లర్ల వద్ద నుంచి మరో 18 లక్షల గన్ని సంచులను సేకరించాలని, మిగిలిన సంచులను తొరగా సేకరించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేయింగ్ యంత్రాలను పరీక్షించాలని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు దాన్యం వచ్చే షెడ్యూల్ ప్రకారం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వత్తులు ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం కొనుగోలు దగ్గరే ధాన్యం నాణ్యతను కట్టుదిట్టంగా పరిశీలించాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు ఉండడానికి వీలులేదని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం సన్న రకాల ధాన్యాలను ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జి వ్యవసాయ విస్తరణ అధికారితో సమన్వయం చేసుకుంటూ గుర్తించాలని, వీటిని కోనుగోలు చేసిన తర్వాత ప్రత్యేకంగా కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించేందుకు వీలుగా అవసరమైన మేర వాహనాలు సన్నద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజు ధాన్యం కొనుగోలు కు సంబంధించిన నివేదిక సమర్పించాలని, దాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జి అవసరమైన శిక్షణ అందజేయాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలు పై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. రోడ్ల మీద ధాన్యం ఆరబెట్టి , రోడ్డు ప్రమాదాల కు దారి తీయకుండా చూడాలన్నారు. రైతులకు టోకెన్ పద్ధతి లో మాత్రమే ధాన్యం సెంటర్ కు తీసుకొని వచ్చి, కొనుగోలు చేసే విధంగా చూడాలని అన్నారు. ధాన్యం రవాణా కు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కీమ్యా నాయక్ , పిడి డిఆర్డిఏ శేషాద్రి, అగ్రికల్చర్ ఆఫీసర్ అబ్జల్ బేగం, సివిల్ సప్లై అధికారి వసంత లక్ష్మి, డి.ఎం. మార్కెటింగ్ ప్రకాష్, డిఎం సివిల్ సప్లై రజిత, డి.సి. ఓ. రామకృష్ణ లీగల్ మెట్రాలజీ, డి.పి.ఎం. లు, ఏ . పి.ఎం.లు, సి.సి.లు, ప్యాక్స్ సెంటర్ ప్రతినిధులు, రైస్ మిల్లులు ప్రసిడెంట్లు, అధికారులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వానికి, గ్రాడ్యుయేట్లకు మధ్య వారధిగా ఉంటా

-సింగరేణి ఆధ్వర్యంలో మైనింగ్ యూనివర్సిటీ ఏర్పాటుకు కృషి -నిరుద్యోగ సమస్యలపై పోరాడుతా...

-ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డా డాక్టర్ వి.నరేందర్ రెడ్డి

**సూర్య-గోదావరిఖని:**

రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే ప్రభుత్వానికి, పట్టభద్రులకు మధ్య వారధిగా ఉండి పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తానని కరీంనగర్-అదిలాబాద్-నిజామాబాద్-మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ మేరకు శుక్రవారం పట్నంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలతో పాటు బార్ అసోసియేషన్ ప్రతినిధులతో వేరువేరుగా సమావేశమై సభ్యత్వ నమోదు పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఒక ప్రైవేటు రెసిడెన్సి లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను, వాగ్దానాలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తుందని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జాబ్ క్యాలెండర్ తీసుకురావడం జరిగిందని వివరించారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ప్రభుత్వ, ప్రైవేటు రంగ కర్మాగారాలు ఉన్నాయని, ప్రధానంగా సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్.ఎఫ్.సి.ఎల్ లో స్థానిక యువతకు ప్రత్యేక రిజర్వేషన్ కోసం పోరాడి, 80 శాతం ఉద్యోగాలు స్థానిక యువతకు ఇప్పించే విధంగా పోరాడుతానని తెలిపారు. బొగ్గు బావులు ఎక్కువగా ఉన్న ప్రాంతానికి కేంద్ర బిందువుగా ఉన్న రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో సింగరేణి ఆధ్వర్యంలో మైనింగ్ కళాశాల ఏర్పాటుకు తను గెలిచిన వెంటనే మొదటగా సాధించి తీరుతానని స్పష్టం చేశారు. వివిధ పోటీ పరీక్షలకు, గ్రూప్స్ నుండి సివిల్స్ స్థాయి పరీక్షలకు సన్నద్ధమయ్యే యువత కోసం గోదావరిఖని పట్టణంలో సెంట్రల్




లైబ్రరీ ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. తాను 34 సంవత్సరాలుగా విద్యారంగంలో ఉంటూ విశిష్ట సేవలు అందించడం జరిగిందని, వేలాది మంది విద్యార్థులకు క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యను అందించానని, విద్యారంగలో ఉన్న సమస్యలపై తనకు పూర్తిస్థాయిలో అవగాహన ఉందని, ఉద్యోగులు, నిరు ద్యోగులు, పట్టభద్రులు ఎదుర్కొ ంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేసేం దుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. రాబోయే పట్టభద్రుల ఎన్నికల్లో తనకు ఒక్కసారి అవకాశం కల్పిస్తే ఉద్యోగుల, నిరుద్యోగుల, పట్టభద్రుల సమస్యలపై కృషి చేస్తానని మరో మరో స్పష్టం చేశారు. ప్రజాసేవ చేయడానికి మాత్రమే ఒక మంచి ఆలోచనతో సుదీర్ఘకాలం తర్వాత రాజ కీయా ల్లోకి అరంగేట్రం చేయడం జరుగుతుందని చెప్పారు.



## ఉన్నత పదవులను అలంకరించి పదవులకే వన్నెతెచ్చిన మహోన్నతమైన వ్యక్తి రత్నాకర్ రావు

- రాష్ట్రఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**సూర్య -కోరుట్ల**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తూ అనేక పదవులను అలంకరించి పదవులకే వన్నెతెచ్చిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు అని తెలంగాణ రాష్ట్ర ఐటిమంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు జన్మదినం సందర్భంగా పట్టణంలోని పశువైద్య కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కాంస్యవిగ్రహాన్ని మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో రత్నాకర్ రావు తనయులు జువ్వాడి నరసింగ రావు , కృష్ణారావు, శేఖర్ రావు లతో కలిసిమంత్రి మాట్లాడుతూ జువ్వాడి రత్నాకర్ రావు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ సేవ చేసిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. రాజకీయ జీవితంలో క్రమశిక్షణ గల వ్యక్తిగా మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకొని ప్రజల మన్ననలను పొందారని వారు నడిచిన బాటలో నడిచి ప్రతి ఒక్కరూ ఆదర్శంగా ముందుకు నడవాలని అన్నారు. వారు మన మధ్యలోలేని లోటు తీరనిదన్నారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న రోజులలో ప్రతి దేవాలయంలో దీపం వెలిగించాలని ఉద్దేశంతో ధూప దీప నైవేద్యం కోసం నిధులను కేటాయించే విషయంలో ముఖ్యమంత్రితో చర్చలు జరిపి రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాలకు నిధులు అందజేశారన్నారు. అలాగే కోరుట్ల నియోజకవర్గ ప్రజల కోసం విద్యను వికసించే విధంగా భావితరాలకు ఉపయోగపడే విధంగానియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలో పశు వైద్య కళాశాలను ఏర్పాటు చేసేందుకు అహర్నిశలు కృషి చేశారని అన్నారు. పశు వైద్య కళాశాలలో పూర్తిస్థాయి నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసేందుకు కృషి చేసినారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ సి జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, అడ్లురి లక్ష్మణ్ కుమార్, పెద్ద పెల్లి ఎంపీ వంశీకృష్ణ, భువనగిరి ఎంపీ కిరణ్ కుమార్ రావు, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కుమార్, కుమార్, మాజీ ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, కొండూరి రవీందర్ రావు ,పూన శ్రీశైలం గౌడ్, బొమ్మ శ్రీరామ్, జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి, కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్, నియోజకవర్గంలోని మార్కెట్ కమిటీ చైర్మన్ లు ప్రజా ప్రతినిధులు కౌన్సిలర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- డిజిటల్ కార్డుల సర్వేను పకడ్బంధిగా నమోదు చేయాలి
- హెచ్ ఎఫ్ డబ్ల్యూ స్పెషల్ ఆఫీసర్ ఆర్. వి. కర్ణన్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

రోగులకు మెరుగైన వైద్యం అందించాలని , డిజిటల్ ఫ్యామిలీ హెల్త్ కార్డుల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ జగిత్యాల జిల్లా స్పెషల్ ఆఫీసర్ ఆర్. వి. కర్ణన్ అన్నారు. శుక్రవారం మాత శిశు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ తో కలసి పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రోగులకు అందిస్తున్న వైద్య సేవలు గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. డంపింగ్ యార్డ్ చెత్తను ఎక్కడికి తరలిస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్మాత్మకంగా చేపట్టిన డిజిటల్ ఫ్యామిలీ సర్వేలో భాగంగా పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ, రూరల్ మండలం అంతర్గాం ఓడ్డెర కాలనీ జరుగుతున్న సర్వేలో స్వయంగా పాల్గొన్నారు. ఈ సందర్భంలో అధికారులతో స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ, కుటుంబ నిర్ధారణ వివరాలు తప్పులు లేకుండా పకడ్బంధిగా నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఆర్డీవో శ్రీనివాస్, డిఎంహెచ్ఓ డాక్టర్ సమియుద్దీన్, తహసిల్దార్, ఎంపీడీవో, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### అల్కాపురి కాలనీ వాకర్స్ అసోసియేషన్ పట్టభద్రుల

# ఎమ్మెల్సీ అభ్యర్థి వి. నరేందర్ రెడ్డి ప్రచారం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే ఉద్యోగ నిరుద్యోగ సమస్యలపై నిరంతరం పోరాడుతానని ఎమ్మెల్సీ అభ్యర్థి వి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు... శుక్రవారం అల్కాపురి కాలనీ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని కోరారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం పరిధిలో లక్షలాదిమంది పట్టభద్రులు ఉన్నప్పటికీ ఇప్పటి వరకు 1.97 లక్షల మంది మాత్రమే ఓటర్లుగా తమ పేరును నమోదు చేయించుకున్నారని అన్నారు. గత ఎన్నికల్లో 1.07 లక్షల మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని నరేందర్



రెడ్డి తెలిపారు...అదే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదై, మెజారిటీ సంఖ్యలో ఓటు హక్కు వినియోగించుకుంటారని అన్నారు.గతంలో గెలిచిన ఎమ్మెల్సీలు రాజకీయాలకే సమయం కేటాయించారు తప్ప నిరుద్యోగులు గురించి పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు నిరుద్యోగులకు అండగా నిలిచి ..ప్రభుత్వానికి - పట్టభద్రులకు వారధిగా నిలిచి వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తా.. అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశాన్ని కోల్పోవద్దని ఆయన అన్నారు. 2021 నాటికి లేదా అంతకు ముందు పట్టభద్రులై ఉన్నవారు ..వచ్చే నెల నవంబర్ 6 వరకు పట్టభద్రులు ఓటరుగా ఎన్రోల్ చేయించుకోవాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ పరిధిలో తమ ప్రతినిధులు కేంద్రాలు ఏర్పాటు చేసి అందుబాటులో ఉంటారని, ఓటర్ గా ఎన్రోల్ చేసుకోవాలనుకునే వారు అప్లికేషన్ తో పాటు వారి ఆధార్ కార్డు, ఓటర్ గుర్తింపు కార్డు, డిగ్రీ సర్టిఫికెట్ల జిరాక్స్ ప్రతులు తమ ప్రతినిధులకు అందజేస్తే వారే ఆన్లైన్ లో ఎన్రోల్ చేసి, సర్టిఫికెట్లు సబ్మిట్ చేస్తారని నరేందర్ రెడ్డి తెలిపారు..ఈ అవకాశాన్ని పట్టభద్రులు అందరూ వినియోగించుకోవాలని కోరారు.

# యునెస్కో సదస్సకు ప్రొఫెసర్ డాక్టర్ మల్లారెడ్డి

**సూర్య, హుజురాబాద్**

యునెస్కో వ్యవస్థాపక విద్యా సదస్సుకు హుజురాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కేతిరెడ్డి మల్లారెడ్డికి ఆహ్వానం అందింది. ఉజ్బేకిస్తాన్ దేశంలోని తాష్కెంట్‌లో గల అల్ఫ్రాగానస్ విశ్వవిద్యాలయంలో జరిగే యునెస్కో వ్యవస్థాపక విద్యా సదస్సు ఈనెల 10, 11 తేదీలలో ఆసియా - పసిఫిక్ విద్యా సదస్సు జరుగనుంది. ఈ సదస్సు కు ప్రపంచంలోని వివిధ రంగాల్లో వేగంగా విస్తరిస్తున్న అవకాశాలకు అవసరమైన నైపుణ్యాలు మెరుగుపరచడానికి యువత భవిష్యత్తు కోసం సమర్థవంతమైన వ్యవస్థాపకత విద్య వ్యూహాల రూపకల్పన, నూతన స్టార్టప్‌ల కోసం వినూత్న ప్రోగ్రామ్‌ల రూపకల్పనల గురించి చర్చించనున్నారు. ఆధునిక సమాజంలో యువతకు గల నూతన అవకాశాలను గుర్తించడానికి వ్యవస్థాపక విద్య ద్వారా వారిలో క్రిటికల్ థింకింగ్, ఇన్నోవేషన్‌ను ప్రోత్సహించి సృజనాత్మకంగా సమస్యలను పరిష్కరించుకోవడానికి, పోటీ వాతావరణంలో ముందుకు సాగడానికి చేపట్టవలసిన చర్యల గురించి ఈ సదస్సులో చర్చించనున్నట్లు ఆయన చెప్పారు. వ్యవస్థాపక విద్య విద్యార్థుల్లో నాయకత్వ, సహకార నైపుణ్యాలను అభివృద్ధి చేస్తుందని, సామాజిక బాధ్యత పెంపొందిస్తుందని, వ్యవస్థాపక లక్ష్యాల సాధనలో ఒత్తిడితో కూడిన సామాజిక సవాళ్ళను అధిగమించే విధంగా యువకులను ప్రోత్సహిస్తుందని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో యువతకు



అవసరమైన వినూత్న ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఎడ్యుకేషన్ నెట్‌వర్క్ ప్రోగ్రామ్‌లను ప్రదర్శించడంతో పాటు, అనుకూలత, స్థితిస్థాపకతలు భవిష్యత్తు కార్యకలాపాల గురించి చర్చించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. యునెస్కో సమావేశానికి మాల్లారెడ్డి ఎంపిక కావడం పట్ల తెలంగాణ ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ అధ్యాపక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.కె. సురేందర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్. ఇందిరాదేవి, అకాడమిక్ సమన్వయకర్త కె. లింగారెడ్డి, అధ్యాపకులు సరళ ఝాన్సి, నరేందర్, మహిపాల్ రెడ్డి, ఓదెలు, పల్లవి, సుమలత, రమ, స్వరూపా రాణి, రేణుక, స్వప్న తదితరులు అభినందించారు.

## ప్రభుత్వ విధానాలపై బిఆర్ఎస్,బిజెపిల వైఖరి మారాలని నగర కాంగ్రెస్ మేధా హోమం

**- వేద మంత్రాలతో మేధా హోమం నిర్వహించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఒక వైపు ప్రజా పాలన నడుస్తుంటే మరొక వైపు కబ్జాలకు గురైన చెరువులు, కుంటలు, నాళాలు మరియు ప్రభుత్వ భూములను సంరక్షిస్తుంటే చూడలేక గుడ్డిగా వ్యతిరేకిస్తున్న బిజెపి,బిఆర్ఎస్ నాయకుల వైఖరి మారాలని నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఇందిరా చౌక్ వద్ద వేద మంత్రాలతో మేధా హోమం నిర్వహించారు.కార్యక్రమ అనంతరం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విధానాలను గుడ్డిగా వ్యతిరేకిస్తున్న బిఆర్ఎస్,బిజెపి నాయకులకు జ్ఞానోదయం కలిగి వారి వైఖరిలో మార్పు రావాలని ఈ మేధా హోమం నిర్వహించామని అన్నారు.పది సంవత్సరాలు గడీల పాలన నడిపి యువ రాజుగా చెలామణి అయిన కేటిఆర్ అధికారం కోల్పోయాక తట్టుకోలేకపోతున్నాడనీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడానికి హరీష్ రావు,కేటిఆర్ లు పోటీ పడుతున్నారని నరేందర్ రెడ్డి అన్నారు.బిజెపి నాయకులు ఉనికి కాపాడుకోవడం కోసం గుడ్డిగా వ్యతిరేకిస్తున్నారని అందుకే ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ రెండు పార్టీల నాయకుల వైఖరిలో ఈ మేధా హోమం ద్వారా నైనా మార్పు రావాలని కోరుకుంటున్నామని కోమటిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్,ఎండి తాజ్, కార్పొరేటర్లు అర్షకిరన్మయి మల్లేశం,మెండి కల్యాణి చంద్ర శేఖర్,గంట కల్యాణి శ్రీనివాస్,కాషెట్టి లావణ్య శ్రీనివాస్,ఆకుల నర్మద నర్సయ్య,చర్ల పద్మ,షభాన మహమ్మద్,ముల్కల కవిత,జ్యోతి రెడ్డి,మహాలక్ష్మి మాజీ కార్పొరేటర్లు కోదూరి రవీందర్ గౌడ్,వాడి వెంకట్ రెడ్డి,దన్న సింగ్,జిడి రమేష్,పొరండ్ల రమేష్,కుర్ర పోచయ్య,బొబ్బిలి విక్టర్,కొట్టె ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ అధిక దిగుబడిచే పంట

**- జిల్లా ఉద్యాన అధికారి: శ్రీనివాస రావు**

**సూర్య - మానకొండూర్:**



ఒక ఎకరా ఆయిల్ పామ్ తోటలో ప్రధాన పంటతో పాటు వివిధ అంతర్ పంటలతో కలిపి 2-3 లక్షల ఆదాయం ఎలా పొందడం అనే అంశంపై ఆయిల్ పామ్ సాగు అంశంపై అవగాహన సదస్సును వ్యవసాయ ఉద్యాన శాఖ, లోహియా ఎడిబుల్ అయిల్స్ వారి అద్వర్యంలో మానకొండూరులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఉద్యాన అధికారి శ్రీనివాసరావు హాజరై మాట్లాడారు. ప్రపంచ దేశాలలో పామ్ ఆయిల్ దిమతులుకు డిమాండ్ ఉందన్నారు. మన నిత్యం ఉపయోగించే నూనెలో 35-40 వరకు పామ్ ఆయిల్ ఉంటుందన్నారు. చాక్లెట్ బిస్కెట్ బేకరీ, చిప్స్ తోపాటు సుమారు256 పదార్థాలలో పామ్ ఆయిల్ ఉపయోగిస్తున్నట్లు తెలిపారు.ఆయిల్ పామ్ రైతులు రోడ్డెక్కిన ఒక్క సంఘటన భారతదేశంలో జరగలేదన్నారు. ప్రభుత్వాలతో సంబంధం లేకుండా ఫార్ములా ద్వారా ధరను నిర్ణయించడం జరుగుతుందన్నారు .పంటను తీసుకెళ్లిన 14 రోజుల్లో డబ్బులు చెల్లించే విధంగా ప్రభుత్వం చట్టం చేసిందని తెలిపారు. లేనియెడల అదనంగా ఎన్ని రోజులు అయితే పడుతుందో దానికి 8% వడ్డీతో సహా చెల్లిస్తారని తెలిపారు. భారీ వర్షాలకు కూడా దెబ్బతిన్న ఓకే ఒక పంట ఆయిల్ పామ్ అని తెలిపారు. రైతులు ఎలాంటి సంకోచాలు లేకుండా ఆయిల్ పామ్ సాగు చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ఉద్యాన అధికారి రవళి, లోహియా మేనేజర్ భరత్, గంగిపల్లి సొసైటీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఏఈఓ ఓరుగంటి రాజకుమార్,ఎఫ్.పి.ఓ అన్నారం అధ్యక్షులు పాకాల పురుషోత్తం రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఉమా మహేశ్వర స్వామి ఆలయంలో కుంకుమార్చన

**సూర్య కొత్తపల్లి**

శ్రీ దుర్గ దేవి నవరాత్రుల సందర్భంగా ఈరోజు చామనపల్లి గ్రామంలో ఉమా మహేశ్వర స్వామి వారి ఆలయ మండపంలో రవీందర్ శర్మ గారు ఏర్పాటు చేసిన కుంకుమార్చనలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అనంతం అన్నదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గర్వాంద రాజగౌడ్,ఉత్సవ కమిటీ చైర్మన్ మహిపాల్ రెడ్డి, అరెల్లి శేఖర్,మహేష్ పటేల్ దూడం శ్రీనివాస్,సాయి కృష్ణ యాదవ్,అశోక్,ప్రవీణ్ యాదవ్,కుమార్,రమేష్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## ఓసీపీ-1 ప్రాజెక్ట్ లో దుర్గామాత వద్ద హోమగుండం ఏర్పాటు

**సూర్య, సెంటినరీ కాలనీ**



శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు సింగరేణి ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్‌లో శుక్రవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన జరిగింది. ఉదయం ప్రాజెక్ట్ ఆవరణలోని మైసమ్మ తల్లి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉత్సవాల్లో ఆలయ అర్చకులు, జగన్నాథ చార్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హోమం నిర్వహించి, పంచ లోహంతో తయారు చేయించిన అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి నలజాల రాధాకృష్ణ, ప్రాజెక్ట్ మేనేజర్ ఉదయ్ అర్జున్, ఐఎన్టియుసి కేంద్ర కమిటీ కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్, పిట్ కార్యదర్శి గునుగంటి వెంకటస్వామి, ఏఐటీయూసీ ఫిట్ కమిటీ కార్యదర్శి డి.టీ.రావు, రక్షణ అధికారి శ్రీనివాసరావు, సీనియర్ పీఓ సునీల్ ప్రసాద్, సంక్షేమ అధికారి సాయికృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు గిటుకు శ్రీనివాస్, పి. సంజీవ్ కుమార్, అజ్మీరకృష్ణ, ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబును సన్మానించిన మంథని గీతా కార్మిక సంఘం నాయకులు

**సూర్య మంథని**



మంథని మున్సిపల్ పరిధి లోని గీత పారిశ్రామిక సహకార సంఘం నూతనంగా ఎన్నికైన కమిటీ గౌరవ అధ్యక్షులు మాచిడి రవితేజ గౌడ్, అధ్యక్షుడు తాటి బాలయ్య గౌడ్ తో కార్యవర్గ సభ్యులు ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీకి మంత్రి శ్రీధర్ బాబు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గీతా కార్మికులు, నాయకులు పాల్గొన్నారు.

## దుబ్బపల్లి లో పారిశుద్ధ్య పనులను పరిశీలించిన డివిజన్ పంచాయతీ అధికారి

**సూర్య మంథని రూరల్**



మంథని మండలం దుబ్బపల్లి గ్రామ పంచాయతీలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను డివిజన్ పంచాయతీ అధికారి సతీష్ కుమార్ శుక్రవారం ఆకస్మికంగా పర్యటించి పనులను పర్యవేక్షించారు. పారిశుద్ధ పనులపై పంచాయతీ కార్యదర్శికి తగు సూచనలు అందించారు.ఇంటింటా చెత్త సేకరణ నిరంతరంగా నిర్వహించాలని, ఏస్డబ్ల్యూఎం షెడ్లలో సెగ్రీగేషన్ ప్రక్రియ జరిగి వర్మి కంపోస్ట్ తయారు చేయాలని,ప్లాస్టిక్ లేదా డ్రైవ్ వేస్ట్ ను అమ్మి అట్టి రూపంలో గ్రామపంచాయతీ ఖాతాలో జమ చేయాలన్నారు. గ్రామపంచాయతీలో ఇంటి పన్ను వసూలు అక్టోబర్ 15 లోపు వంద శాతం పూర్తిచేసి గ్రామపంచాయతీ ఖాతాలో జమ చేయాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పరిశుద్ధ కార్యక్రమాలు, చేయించాలని బ్లీచింగ్ పౌడర్ చల్లించ్చడం, క్లోరినేషన్ చేయడం తదితర పనులను నిరంతరం జరగాలని సంబంధిత పనులపై నిర్లక్ష్యం వహిస్తే తగు చర్యలు తీసుకోబడతాయని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రేణుక తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ కబడ్డీ అసోసియేషన్ ను రాష్ట్రంలోనే నంబర్ వన్ గా నిలిచేలా కృషి చేస్తా

## - కరీంనగర్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ వెలిచాల రాజేందర్ రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ను తెలంగాణ రాష్ట్రంలోనే నంబర్ వన్ గా నిలిచేలా శాయశక్తుల కృషి చేస్తానని కరీంనగర్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.ఇటీవల కరీంనగర్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ గా ఎన్నికైన వెలిచాల రాజేందర్ రావు ను కరీంనగర్లోని వారి నివాసంలో శుక్రవారంజిల్లా అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు రాజేందర్ రావును సన్మానించి అభినందనలు తెలిపారు. అలాగే కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులను రాజేందర్ రావు సత్కరించారు.ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో అత్యధికంగా కబడ్డీ



టోర్నమెంట్లు జరిగేలా ప్రత్యేక శ్రద్ధ పెడుతానని పేర్కొన్నారు. అదేవిధంగా కబడ్డీ అసోసియేషన్ కు అత్యుత్తమంగా గౌరవం పెంపొందించేలా పనిచేస్తానని, అందుకు తగ్గ ప్రతిఫలం వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనే కరీంనగర్ కబడ్డీ అసోసియేషన్ ను ఉత్తమంగా తీర్చిదిద్ది మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చేలా సహకరిస్తానని చెప్పారు. ఎల్లప్పుడూ ప్రతినిధులకు అందుబాటులో ఉంటానని, కరీంనగర్లో అత్యధికంగా మ్యాచ్ లు నిర్వహించేలా ఒక ప్రణాళికతో ముందుకు సాగుతానని వెలిచాల రాజేందర్ రావు తెలిపారు. రాబోయే రోజుల్లో అందరం కలిసి అసోసియేషన్ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేద్దామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు అమిత్ కుమార్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంపత్ రావు, కాంగ్రెస్ నేత తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కాబట్టి అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మల్లేశం గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సుధాకర్, జాయింట్ సెక్రటరీ రామనంద తీర్థ, రెఫరీ బోర్డు చైర్మన్ వీరన్న, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు వంతడుపుల శ్రీనివాస్, కార్యదర్శి యూనుస్ పాషా, ప్రతినిధులు, సీనియర్ క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫాం గెలలు ధర పెంపుతో తెలంగాణ పామాయిల్ రైతుల ఆనందం

## -ఆయిల్ పామ్ పంటతో అధిక ప్రయోజనాలు

## -వంటనూనె దిగుబడి కి ఊతం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రాణాపూర్ గ్రామంలో ఆయిల్ పామ్ సాగు పైన వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వంట నూనెలు, నూనె గింజల జాతీయ మిషన్ ను రూ.10,103/- కోట్లతో ఏర్పాటు చేయడానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలపడంతో రైతుల్లో నూనె గింజలు ఆసక్తి పెరిగిందని, కావున ఆయిల్ పామ్ సాగు చేయడానికి ముందుకు వస్తున్నారన్నారు. పామాయిల్ సాగు చేయాలనుకునే రైతుల కోసం పామాయిల్ మొక్కలు రాయతిపై సిద్ధంగా ఉన్నాయని, టన్నుకు ధర పెరగడంతో రాష్ట్రంలో చాలా మంది రైతులు పామాయిల్ సాగు వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. అలాగే 8 ఎకరాలకు సాగుకు ముందుకు వచ్చిన పందిళ్ళ మోహన్ రెడ్డి, బయ్యపు మల్లారెడ్డి ని ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి బాలూరి శశిధర్, తిరుమల ఆయిల్ ఇండస్ట్రీస్ గ్రూప్ సీఈఓ కేశు కళ్యాణ్, రైతులు మిరియాల చంద్ర రెడ్డి, బయ్యపు జగన్మోహన్ రెడ్డి , ఆడెపు శ్రీనివాస్, బాలసాని కుమార్, జాజిమొగ్గల రాజయ్య , కట్కూరి దయాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంప్రదాయాలను కాపాడుకుందాం

## -జేఎన్టీయూ ప్రిన్సిపాల్ డా: శ్రీధర్ రెడ్డి

**సూర్య, సెంటినరీ కాలనీ 05 :**

తెలంగాణ సంప్రదాయాలను కాపాడుకుందామని సెంటినరీ కాలనీలోని మంథని జేఎన్టీయూ కళాశాల ప్రిన్సిపాల్ డా. చెరుకు శ్రీధర్ రెడ్డి అన్నారు. మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం బతుకమ్మ వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఉదయం నుంచి కళాశాలలో పూలను సేకరించడం, బతుకమ్మలను పేర్చుతూ విద్యార్థినులు బిజి బిజీగా గడిపారు. హౌస్ కీపింగ్ , సెక్యూరిటీ మహిళా గార్డులు, బ్రాంచ్ ల వారీగా బతుకమ్మలను పోటీపడి పేర్చారు. డిపార్ట్మెంట్ నుంచి బతుకమ్మలతో ఊరేగింపుగా కళాశాల ఆవరణలోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య- క్రీడా ప్రాంగణానికి చేరుకున్నారు. పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ బతుకమ్మ ఆడుతూ' అందరినీ అలరించారు. మధ్యాహ్నం ప్రారంభమైన బతుకమ్మ ఆటలు రాత్రి వరకు కొనసాగాయి. వీరికి కావలసిన ఏర్పాట్లను కళాశాల యాజమాన్యం చేసింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మ ఆడడం సంతోషానిచ్చిందన్నారు. తెలంగాణ సాంప్రదాయాలను ఇదే విధంగా కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిఇఇ సతీష్, ఆఫీస్ సూపరింటెండ్ రవికుమార్, పరిపాలనాధికారి సుమన్, పిడి పింగిళి కృష్ణారెడ్డి, ఉద్యోగులు, విద్యార్థినులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కార్మికులకు పని బారం తగ్గించి పెండింగ్ వేతనాలను చెల్లించాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ హాస్పిటల్లో పనిచేస్తున్న శానిటేషన్,పేషెంట్ కేర్,సెక్యూరిటీ గార్డుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని సిఐటియు ఆధ్వర్యంలో సిరిసిల్ల జిల్లా హాస్పిటల్ సూపరిండెంట్ లక్ష్మీనారాయణకి వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ జిల్లా హాస్పిటల్,హాస్పిటల్ పరిసరాలలో ప్రతిరోజు చెత్త,చెదారం వ్యర్థాలను శుభ్రం చేస్తూ,రోగులకు సపర్యలు చేస్తూ సేవలందిస్తున్న సానికేషన్,పేషెంట్ కేర్,సెక్యూరిటీ గార్డు కార్మికుల పట్ల కొంతమంది సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.హాస్పిటల్ లో పడకలకు అనుగుణంగా కార్మికులు లేకున్నా కూడా పని భారంతో కార్మికులు అన్ని పనులు చేస్తున్న కొంతమంది స్టాఫ్ నర్సులు,హెడ్ సిస్టర్లు కార్మికులను చులకన చేస్తూ మాట్లాడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.హాస్పిటల్ సూపరిండెంట్ వెంటనే కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని,హాస్పిటల్ లో పడకలకు అనుగుణంగా సిబ్బందిని నియమించలని, కార్మికులకు పని భారం,ఆరోగ్యకరమైన సమస్యలకు వైద్య సేవలను,పెండింగ్ వేతనాలను వెంటనే పరిష్కరించాలని కోరారు.లేకుంటే సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్య దర్శి అన్నల్దాస్ గణేష్,పద్మ, నాగమణి, దేవలక్ష్మి, తిరుపతి ,దేవరాజు, లలి త, రేణ ,మమత,శేఖర్,మహేందర్,శ్రీనివాస్,శశికళ, రమాదేవి,ఇందు, సుజాత, అంజయ్య, ఇందు, పోచయ్య,హేమలత తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్పర్సన్ పెండ్రి రమాదేవి

**సూర్య మంథని**



మంథని మునిసిపల్ పరిధిలోని 4 వ వార్డు గంగపురి లో టి యు ఎఫ్ ఐ డి సి నిధులు ధ్వారా మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను మునిసిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ సురేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సహాయ సహకారములతో అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరుగుతుందని,ఇందులో భాగంగా మంథని లో సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టినట్లు చైర్ పర్సన్ తెలిపారు.ఈకార్యక్రములో ఇంచార్జ్ కమిషనర్ మనోహర్ ,పాలక వర్గ సభ్యులు కుర్ర లింగయ్య, నక్క నాగేంద్ర శంకర్, ముస్కుల సురేందర్ రెడ్డి, రమేష్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇండ్లు, ఇంటి స్థలాలు ఇవ్వాలి

## - ఇంటి స్థలాల మంజూరులో దళిత గిరిజన జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలి

## -తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షులు బలిజ సంతోష్ కుమార్

**సూర్య -కోరుట్ల**



కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 9 నెలలు గడిచినప్పటికీ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు మంజూరు చేయడం లేదని వెంటనే జర్నలిస్టులకు ఇల్లు ఇంటి స్థలాలు మంజూరుకు చర్యలు చేపట్టాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షులు బలిజ సంతోష్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షులు బలిజ సంతోష్ కుమార్ మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పటికీ జర్నలిస్టులకు ఇల్లు గానీ ఇంటి స్థలాలు కానీ ఇవ్వలేదని జర్నలిస్టులను మోసం చేసిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 9 నెలలు గడిచిందని తెలిపారు. అయినప్పటికీ జర్నలిస్టులకు ఇల్లు గానీ ఇంటి స్థలాలు కానీ మంజూరు చేసేందుకు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇల్లు ఇంటి స్థలాలు మంజూరు చేసేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇండ్లు ఇంటి స్థలాలు మంజూరు చేయడంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఆయా పత్రికలు టీవీ ఛానల్ లో పనిచేసే దళిత గిరిజన జర్నలిస్టులందరికీ మొదటి ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలలో దళిత గిరిజన జర్నలిస్టులకు ప్రత్యేకంగా కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.



# కాటన్ చీరల ఆర్డర్లు ఇచ్చి పరిశ్రమను కాపాడండి...

## - కాటన్ అనుబంధ సంఘాల ఐక్యవేదిక

**సూర్య సిరిసిల్ల టౌన్**

రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందించే చీరలను పా పాలిస్టర్ తో కాకుండా కాటన్ తో తయారు చేయిస్తే కాటన్ పరిశ్రమతో పాటు అనుబంధ సంఘాలకు సంబంధించిన వేలాదిమంది కార్మికులు ఉపాధి కలుగుతుందని కాటన్ అనుబంధ సంఘాల ఐక్యవేదిక కోరింది.శుక్రవారం రోజున చేనేత వస్త్ర వ్యాపార సంఘ భవనంలో కాటన్ అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు కలిసి కాటన్ వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల ఐక్యవేది కను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం మహిళా సంఘ సభ్యులకు చీరలు ఇవ్వాలని నిర్ణయాన్ని మా ఐక్యవేదిక స్వాగతిస్తు ందని అన్నారు.గత ప్రభుత్వం ఇచ్చిన బతుకమ్మ చీరలు పూర్తిగా పాలిస్టర్ తో తయారు చేసిన చీరలు ఇవ్వడం వలన ప్రజలకు దానివలన ఎటువంటి ఉపయోగం లేకుండా పోయిందన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే చీరలలో కాటన్ ఉపయోగించి తయారు చేయడం వల్ల కాటన్ పరిశ్రమకు జీవం పోసినట్లు అవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పునర్ ఆలోచన చేసి కాటన్ పరిశ్రమ,పాలిస్టర్ పరిశ్రమ రెండు సమపాలలో మనుగడ సాగేలా పాలిస్టర్,కాటన్ ఉపయోగించి చీరలను తయారు చేయించాలని ఐక్యవేదిక కోరింది.ఈ కార్యక్రమంలో కాటన్ అనుబంధ సంఘాల ఐక్యవేదిక సభ్యులు గౌడ సురేష్, తాటిపాముల దామోదర్,పిస్క మధు,కట్టెకోల లక్ష్మీనారాయణ, చిలుక రాజేశం,కోడం ఆనంద్ బాబు,గౌడరాజు,గాజుల రవి,గౌడ వాసు,మ్యాన సత్యనారాయణ,గోలి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సత్యనారాయణ

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ గ్రామంలోని మానకొండూర్ ప్రజాభవన్ కార్యాలయంలో శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 81మంది లబ్ధిదారులకు 21 లక్షల విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ ఈ కార్యక్రమ ంలో తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పోలు రాము, సంపత్, పోలు రమేష్, శ్రీనివాస్, సురేష్, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభావిత ప్రాంతాల అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి సహకరించండి

## - రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని**

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ప్రభుత్వ రంగ పరిశ్రమలు ప్రభావిత ప్రాంతాల అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి సహకరించాలని స్థానిక శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కోరారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశం ఆయన పాల్గొని మాట్లాడారు. రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్.ఎఫ్.సి.ఎల్) అధికారులు పరిసర ప్రాంతాల అభివృద్ధి విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, ఆర్.ఎఫ్.సి.ఎల్ నిర్లక్ష్యం కారణంగా జల, వాయు, శబ్ద కాలుష్యంతో పరిసర ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేషన్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద తమ పరిధిలోకి వచ్చే డివిజన్‌లు, గ్రామాల్లో అభివృద్ధి పనులతో పాటు నిర్వహణ, సంక్షేమ



కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నగరంలో అస్తవ్యస్తంగా వేలాడుతున్న విద్యుత్ తీగలు సరిచేయాలని, ఫుట్ పాత్ లపై ఆక్రమణలు తొలగించాలని ఆదేశించారు. వీధి వ్యాపారులను గుర్తించి వారి వ్యాపారం సజావుగా నిర్వహించుకునేందుకు సహకారం అందించాలని, పచ్చదనం పెంపొందించి, ఎల్ఇడి లైట్లు ఏర్పాటు చేసి, ఐలాండ్‌లు ఏర్పాటు చేసి నగర సుందరీకరణ పనులు చేపట్టాలని సింగరేణి అధికారులను ఆదేశించారు. రాముని గుండాల ప్రాంతం, జనగామ శివాలయం వంటి ఆధ్యాత్మిక ప్రదేశాలు, శ్రీపాద ఎల్లంపల్లి, సుందిళ్ల రిజర్వాయర్లు, ఉపరితల, భూగర్భ బొగ్గు గనులు, గోదావరినది ఉన్నందున అద్భుతమైన పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దడానికి ఒక బృహత్ ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. ఐడిఎస్ఎంటి షాపింగ్ కాంప్లెక్స్ ఆధునీకరించి ఉపయోగంలోకి తీసుకురావాలని, నగరంలో టియుఎఫ్ఐడిసి, డిఎంఎఫ్ టి, ఎస్.డి.ఎఫ్ తదితర పథకాలతో చేపట్టిన పనుల పురోగతిని ఎమ్మెల్యే సమీక్షించారు. ఈ సమావేశంలో రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, అదనపు కలెక్టర్, కమీషనర్ (ఎఫ్ఎసి) అరుణ శ్రీ, ఆర్ఎఫ్‌సిఎల్ జనరల్ మేనేజర్ ప్రదీప్ వర్షే, సింగరేణి ఆర్జీ-1 జిఎం డి.లలిత్ కుమార్, నగర పాలక సంస్థ ఎస్ఈ శివానంద్, సెక్రెటరీ రాజు, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్, ముస్తఫా, నాయకులు పాతపల్లి ఎల్లయ్య ,పెద్దెల్లి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలో పలు కుటుంబాలను ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పరామర్శించారు. లద్నాపూర్ గ్రామంలో మంథని అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్-బర్ల శ్రీకాంత్ తండ్రి బర్ల శంకరయ్య అనారోగ్యంతో చనిపోగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలతో నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రామయ్యపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రామగిరి మండల తాజా మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క-కొమురయ్య గౌడ్ తండ్రి అరెల్లి వెంకటి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సందర్భంగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, చిత్రపటానికి పూలతో నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## రిటైర్డ్ జిఎంకు పితృ వియోగం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్‌లో రిటైర్డ్ అయిన సింగరేణి జీఎం తన్నీరు వెంకటేశ్వర రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు గురువారం రాత్రి అనారోగ్యం తో మృతి చెందారు. ఖమ్మం జిల్లా పినపాకలో ఆయన అంత్యక్రియలు జరిగాయి. ఆయన మృతి కి సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్, డైరెక్టర్ లు జి.వెంకటేశ్వర్లు రెడ్డి(పిపి అండ్ పా), డి.సత్యనారాయణ రావు(ఈఅండ్ఏం), జిఎంలు ఎస్ఎండి.సుభాని, దుర్గం రాంచందర్, నరేంద్ర సుధాకరరావు, కొప్పుల వెంకటేశ్వర్లు, డి.లలిత్ కుమార్, ఎల్.వి.సూర్యనారాయణ, జి.దేవేందర్, మునిగంటి శ్రీనివాస్, ఐత మనోహర్, బత్తుల శ్రీనివాస్ రావు, కొండారెడ్డి శ్రీనివాసులు, ఎన్.వి.రాజశేఖర్, సైదులు, కె.హెచ్.ఎన్.గుప్తా, సయ్యద్ హబీబ్ హుస్సేన్, విజయ భాస్కర్ రెడ్డిలు సంతాపం వెళ్లబుచ్చారు.

## త్వరలో మండల ప్రజలకు న్యాయ సేవలు

**సూర్య ఓదెల**

గత ఆరు మాసాల క్రితం ఓదెల మండల కేంద్రానికి నూతన న్యాయస్థానం మంజూరు కావడంతో దానికి సంబంధించిన భవన సముదాయాన్ని, పార్కింగ్ స్థలాన్ని కావలసిన వసతుల కోసం ఆర్డిఓ గంగయ్య శుక్రవారం రోజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాల్వ శ్రీరాంపూర్, ఓదెల మండలాల ప్రజలకు త్వరలోనే న్యాయ సేవలు అందుతాయని ఆయన అన్నారు. సుల్తానాబాద్ పెద్దపల్లి న్యాయస్థానాలు, ఈ రెండు మండలాలకు దూరంగా ఉండటం వల్ల అనేక కేసులో పురోగతి లేకుండా పెండింగ్ లో ఉన్నాయని వాటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని ఓదెలకు న్యాయస్థానాన్ని మంజూరు చేయడం జరిగిందని, నూతన న్యాయస్థానంతో ప్రజలకు న్యాయ సేవలు అందుబాటులో ఉంటాయని ఆయన అన్నారు. ఆ ఏర్పాట్ల పూర్తిగా పరిశీలన చేయడం వాటిపై అధికారులకు పంపించడం జరుగుతుందని త్వరలోనే రెండు మండలాల ప్రజలకు కోర్టు సేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన అన్నారు. అనంతరం ఓదెలలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ గృహ సముదాయాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ యాకన్న రెవిన్యూ ఇన్స్పెక్టర్ రమేష్, జూనియర్ అసిస్టెంట్ వెంకటేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ నవ్వుల దినోత్సవం

**సూర్య జగిత్యాల టౌన్**



తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ప్రపంచ నవ్వుల దినోత్సవం నిర్వహించారు. శుక్రవా రం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయంలో ఈ సందర్భంగా నవ్వుల పోటీలు నిర్వహించారు. పలువురు సీనియర్ సిటిజెన్లు తమ జోక్స్, హాస్య ప్రదర్శనలు చేస్తూ కడుపుబ్బ నవ్వించారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి దిండిగాల విఠల్,,రెండో బహుమతి దుబ్బేశ్,మూడో బహుమతి విజయలక్ష్మి, కన్సోలేషన్ బహుమతి ఎం.డి.యాకూబ్ హుస్సేన్‌లకు రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కందుకూరి కృష్ణా రెడ్డి,హరి అశోక్ కుమార్‌లు కిరీట ధారణ చేసి పురుషులకు నవ్వుల రారాజు,మహిళలకు నవ్వుల మహారాణి అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విష్వనాథం, ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత్ రెడ్డి, ఎం.డి.యాకూబ్, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు,దిండిగాల విఠల్, సత్యనారాయణ, దేవేందర్ రావు,పబ్బా శివానందం, బి.రాజేశ్వర్,నారాయణ,హరి ప్రసాద్ యాదవ్,భాస్కర్ రావు, కస్తూరి శ్రీ మంజరి,గంగం జలజ, విజయలక్ష్మి, సింగం పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సురక్షిత నీటిని అందివ్వడంలో భాగస్వాములు కావాలి

**సూర్య,రాయికల్**



గ్రామాల్లో ప్రజల కు సురక్షితమైన మంచినీటిని అందివ్వడంలో గ్రామ పంచా యతీ సిబ్బంది భాగస్వాములు కావాలని మిషన్ భగీరథ జగిత్యాల డివిజన్ శాఖ ఈ ఈ పి.రమేష్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గత నాలుగు రోజుల నుండి గ్రామపంచాయతీ నీటి సరఫరా సిబ్బందికి నిర్వహిస్తున్న శిక్షణ శిబిరం శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ఈఈ.రమేష్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు మంచినీటి సరఫరా చేయడంలో సిబ్బంది తగిన జాగ్రత్తలు పాటిస్తూ, సురక్షితమైన మంచినీరు అందేలా చూడాలని ఆయ న అన్నారు. పైప్ ఫైటింగ్, క్లోరినేషన్,నీటి ఆధా వంటి కార్యక్రమా లను పకడ్బందీగా నిర్వహించాలని ఆయన సూచించారు. నాలుగు రోజులుగా నిర్వహించిన శిక్షణ శిబిరం విజయవంతంగా ముగిసిందని, దీనికి సహకరించిన మండల ఎంపీడీవో,ఎంపీవోకు ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన గ్రామపంచాయతీ సిబ్బందికి సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బింగి చిరంజీవి,ఎంపిఓ కే.సుష్మ, మిషన్ భగీరథ ఏఈ.వినయ్ కుమార్, శిక్షకులు,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి ప్రభుత్వ విప్ ప్రత్యేక పూజలు

**సూర్య గొల్లపల్లి**



దేవి నవరాత్రుల సందర్భంగా శుక్రవారం రోజున ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గొల్లపెల్లి మండలం శ్రీ రాములపల్లె గ్రామంలోని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా (మహిళశక్తి) క్యాంటీన్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య, మల్యాల**



మండలంలోని కొండగట్టులో ఇందిరా(మహిళ శక్తి) క్యాంటీన్‌ను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లిసత్యం శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి కార్యక్రమాలు చేపట్టి లక్షాధికారులు కావాలని అన్నారు. హెూటల్‌లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డి ఆర్ డి ఓ చరణ్ దాస్ ఎంపీడీఓ స్వాతి ఎంపీ ఓ ప్రవీణ్ ఏపీఎం రాజయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎం. పి నిధులతో దుర్గ దేవి ఆలయ అభివృద్ధి పనులకు హామి

**సూర్య, రాయికల్**



మండలంలోని మైతాపూర్ గనే గుట్ట పైన ఉన్న శ్రీ కనకదుర్గ దేవాలయాన్ని గ్రామానికి చెందిన యాటం కిషన్ రావు-అరుణ దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన రహదారి నుండి ఆలయానికి పూర్తి సీసీ రోడ్డు నిర్మాణానికి,స్వాగత తోరణానికి,విద్యుత్ సౌకర్యానికి రాజ్యసభ సభ్యులు దామోదర్ రావు సహకారంతో నిధులు మంజూరు చేపిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వారిని ఆలయ కమిటీ సభ్యులు శాలువతో సన్మానించి,అమ్మవారి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ గన్నె రాజరెడ్డి,ఆలయ కమిటీ అధ్యక్షులు బుస గంగ మల్లయ్య,ఉపాధ్యక్షులు కె.జగదీశ్వర్,సభ్యులు అమరేందర్,రాజు,తిరుపతి, చిన్నకిష్టయ్య,శివనీతి గంగారెడ్డి పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య జూనియర్ కళాశాల కరీంనగర్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో శుక్రవారం నాడు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలకి చెందిన విద్యార్థినిలు అధిక సంఖ్యలో పాల్గొని ఆట పాటలతో బతుకమ్మ పండుగను ఆనందదాయకంగా జరుపుకున్నారు. కళాశాలల డీన్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ భావి తరాలకు మన సంస్కృతి సంప్రదాయంల అవశ్యకతను తెలపడం ఎంతో అవసరమని, ఈ విషయంలో తమ విద్యార్థినిలు చురుకైన పాత్ర పోషించ డం గర్వకారణం అని తెలిపారు. ప్రిన్సిపల్స్, అధ్యాపక మరియు అధ్యా పకేతర బృందం పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**సూర్య మంథని**



మంథని మండలం విలోచవరం గ్రామం సమీప గోదావరి నది నుండి మంథనికి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని, డ్రైవర్ మీసాల నరేష్ ను అదుపులోకి తీసుకొని ట్రాక్టర్ సీజ్ చేసినట్లు మంథని ఎస్ఐ డి. రమేష్ తెలిపారు. అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం రాగా గ్రామం శివారులోకి వెళ్లేసరికి ఒక ట్రాక్టర్ ఎదురుగా ఇసుక నింపుకొని వస్తుండగా అట్టి ట్రాక్టర్‌నీ ఆపి అను మతి పత్రాలను అడుగగా ఎలాంటి అనుమతులు చూపించకపోయేసరికి కేసు నమోదు చేసి మరియు ట్రాక్టర్‌ని సీజ్ చేయడం జరిగిందన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే వారిపై కేసు నమోదు చేయడం జరుగుతుందని మంథని ఎస్ఐ పేర్కొన్నారు.